సరకుల వెంటనే డెలివరీ చేయుటకు పూచీ పడెదము
"ARULMART"
అపిసు ఫోన్ : 21807
నివాసం .. : 62809
మోతిబాబా ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్
హెడ్ ఆఫీసు: పరిదాము త్రైయమ్బర్ వీధి - మద్రాసు-1
తిరుచ్చి, దిండిగల్ మీదగా మదురకు పరివర్తనం పార్సిల్ సర్వీసు
బ్రాంచీలు : తిరుచ్చి, దిండిగల్ & మదురై.
సరళమైన రేట్లు, త్వరితమైన సేవ,
ప్రచురయితలు: జ్యోతి వెస్ట్ పేపర్ కంపెనీ

Regd. No. M. 1118

ఆంధ్రపత్రిక

నంపుటం 47 సంచిక 311

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

లలిత కోకిల
అగరు వత్తులు
వాడండి
ఎల్లవేళలు వాడుటకు అనువైనవని పేరుగాంచినవి
ఎన్.కె.సుబ్బయ్యచెట్టి & సన్సు,
బెంగుళూరు-2.

గురువారం 16-2-1961 xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

కాంగోలో కల్లోలం నివారణకు అమెరికా ఐదు సూత్రాల పథకం

ఏదేశీ సేనతొలగాలనిపార్లమెంటు సమావేశం జరగాలని సూచన

లుముంబా హత్య విషయమై అంతర్జాతీయ దర్యాప్తుకు సుముఖత: హామర్షెల్డ్‌కు మద్దతు

సమితి కార్యాలయం, ఫిబ్రవరి 15 . కాంగో పరిస్థితిని చక్కదిద్దటానికి అమెరికా 5 సూచనలూ. రష్యా 4 సూచనలూ నేడు భద్రతామండలిలో చేశాయి.

ఇవి పరస్పర విరుద్ధంగాఉన్నవి. హామర్షెల్డ్‌ను బలపరచి లుముంబా హత్యకు దారితీసినపరిస్థితులపై అంతర్జాతీయ దర్యాప్తు జరిపించాలని అమెరికా సూచించగా, హామర్షెల్డ్‌ను తొలగించాలని రష్యా స్పష్టంచేసింది.

అమెరికా సూచనలు: (1) సమితి ద్వారాతప్ప ఇతరత్రా అన్యదేశాల జోక్యాన్ని పూర్తిగా వెంటనే నిలుపు చేయటం, తూర్పాత్య ఆక్కడ వున్న ఇతరదేశాల సైనిక సిబ్బందినీ, ఇతర సిబ్బందినీ పంపివేయటం. (2) అంతర్యుద్ధాన్ని నివారించటం, పౌరుల, కాందిశీకుల ప్రాణాలకు భద్రత కలిగించటం. ఇందునిమిత్తం సమితి అధికారులు వెంటనే "రాజ్యాధిపతి"తో సంప్రతింపులు ప్రారంభించాలి. (3) కాంగో సైన్యాన్ని నిరాయుధంచేసేందుకూ, తగ్గించేందుకూ, రాజకీయాలకు దానిని దూరం చేసేందుకూ శ్రీ హామర్ షెల్డ్ తల పెట్టినపనినిబలపర్చటం. ఇందుకు సంబంధించిన సంప్రతింపులు వెంటనే ప్రారంభంకావాలి. (4) శ్రీ లుముంబామరణం ఏపరిస్థితులలో సంభవించిందో కనుగొనేందుకు నిష్పాక్షిక అంతర్జాతీయ విచారణ జరిపించటం. స్టానీలీవిల్లేనుగా అన్ని పోట్లాగల రాజకీయఖైదీలను విడుదల చేయించటం. (5) దేశంలో శాంతిభద్రతలు తిరిగి నెలకొనటంతోటే పార్లమెంటును సమావేశపర్చటం.

రష్యా సూచనలు

రష్యా సూచనలు: (1) బెల్జియం దురాక్రమణను అణచివేసి, ఆదేశంపై ఆంక్షలు విధించాలి. (2) మొబుటూ, పాంబే ముఠా హింసాకాండను అణచివేయాలి (3) ఎంతోకాలంగా భద్రతామండలి నిర్ణయాలు ఆచరణలోకి రాకుండా అడ్డంతిగిలినవ్యక్తిని, అనగా ప్రస్తుత ప్రధానకార్యదర్శిని తొలగించాలి. (4) వారినిమన్యలను వారే పరిష్కరించుకొనే అవకాశం కాంగో ప్రజలకు కలిగేటందుకు వీలుగా అక్కడ సమితి కార్యకలాపాలను ఒకనెలలోగా విరమించాలి.

కాంగో సమస్యను చర్చించటానికి భద్రతామండలి ఇవాళ సర్ పాట్రిక్ డీన్ (బ్రిటన్) అధ్యక్షతను సమావేశమైంది.

అదిలోఅగ్యతుడు బెల్జియం, కాంగో (కసవుబూ) ప్రతినిధులను ఒకరి తర్వాత ఒకరిని చర్చలలో పాల్గొనటానికి ఆహ్వానించినప్పుడు సోవియట్ ప్రతినిధి కలగజేసుకొని కాంగో విషాదాంతంలో ఈయీ వ్యక్తులు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వాల పాత్రను గురించి తాము గట్టిగా మాటలాడవలసి వుంటుందని చెప్పారు.

అమెరికా ప్రతినిధి శ్రీ అడ్లాయ్ స్టీవన్సన్ ప్రసంగంతో చర్చ ప్రారంభమయింది. అటు కాంగో, ఇటు సమితీ కూడా వాటివాటి చరిత్రలలో అత్యంత విషమ ఘట్టాలను ఎదుర్కొన్న సమయంలో మనం సమావేశమవుతున్నాము. శాంతి సంరక్షణ, చిన్న దేశాల రక్షణ సమితి ప్రధాన కర్తవ్యం, ఆ కర్తవ్యాన్ని అది నిర్వర్తించ గలుగుతుందా లేదా అనేది మనంచేసే నిర్ణయాలపై ఆధారపడుతుందనవచ్చు. సత్వర, నిర్మాణాత్మక చర్య తీసుకోవలసిన తరుణం వచ్చింది. కాంగోలో సమితి కృషిని భగ్నం చేయటానికి ప్రయత్నాలుజరుగుతున్న ఈ తరుణంలో సభ్యులు ప్రశాంతంగా వుండి సముచితమైన నిర్ణయాలు చేయవలసి వుంది. కాంగో భవిష్యత్తు దృష్ట్యానే కాక, చిన్న, పెద్ద దేశాలన్నిటి క్షేమం దృష్ట్యాకూడా ఇది అవసరం. ఈ సందర్భంలో సోవియట్ యూనియన్ మనముందు వుంచిన తీర్మానం సమితిపైచేసిన యుద్ధ ప్రకటన మాదిరిగానే వుంది.

గత పక్షం రోజులలో అమెరికా, కాంగోలో సర్వోన్నత రక్షించటానికి సమితి ఏమి చేయాలా అన్న దానిని గురించి ఇతర దేశాలతో సంప్రతింపులు సాగిస్తూ వచ్చింది. అభిక సంఖ్యాక సభ్యుల మధ్య ఏకీభావం ఏర్పడినట్లు కనిపిస్తోంది. ఆ ప్రయత్నాన్ని విరమించరాదు. ఆదిరిమిలా సంక్షుబ్దవల్ల దాని అవసరం మరీ ఎక్కువయింది.

ప్రధాన కార్యదర్శి లేనట్లు రష్యా వ్యవహరించదలచినంత మాత్రాన ఆయన లేకుండా పోడు. ఆయనను అపఖ్యాతి పాలుచేసి, బర్తరఫ్ చేస్తే ఈ క్లిష్ట సమయంలో కాంగోలో సమితి కృషి ఎత్తుగడి పోవటమే కాకుండా, సమితే బలహీనపడి పోతుంది. కాంగోలో శాంతి నెలకొల్పటానికి సత్వరమైన, పటిష్టమైన చర్యలు జరగాలంటే, అని ప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ ద్వారానూ, కాంగోలోని సమితి ప్రతినిధుల ద్వారానే సాధ్యమవుతాయి. సభ్యులు ఈ వాస్తవిక విషయాలను పూర్తిగా గ్రహించాలని కోరుతున్నాను

ఈ చర్యలు తీసుకోవటానికి తగ్గ ముసాయిదాను తయారు చేసేందుకు మిగతా సభ్యులతో సంప్రతింపులు కొనసాగించాలని మేము ఆశిపడుతున్నాము దురహంకార ఏకీభావం ఫలితరహితమైతే రాత్రికి బగళ్ళు కృషి చేయటానికి మేము సిద్ధంగా ఉన్నాము. కాంగోలో పటిష్టమైన చర్యతీసుకోవడానికి అదను వచ్చింది. ఈ అదనులోనే మనం సరియైన నిర్ణయాలు చేయాలి. అని శ్రీ స్టీవన్సన్ అన్నారు.

సమితి వైదొలగితే కాంగోలో కల్లోలమే

అమెరికా అధ్యక్షుని ప్రకటన: నెహ్రూతో ఏకీభావం

వాషింగ్టన్, ఫిబ్రవరి 16: కాంగోనుంచి ఐక్యరాజ్య సమితి నిష్క్రమించే పక్షంలో ఘోర విపత్తు తప్పదన్న శ్రీ నెహ్రూ అభిప్రాయంతో తాను గట్టిగా ఏకీభవిస్తున్నానని అధ్యక్షుడు కెన్నెడీ పేర్కొన్నారు.

క్రిందటి రాత్రి యిక్కడ ఒక విలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, "కాంగోనుంచి సమితి నిష్క్రమిస్తే ఘోర విపత్తు తప్పదని భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ తెలిపినట్లు పత్రికల్లో వచ్చిన ప్రకటనను చూచి ఉన్నానని అగ్యతుడు కెన్నెడీ చెప్పారు.

"ఈ అభిప్రాయంతో నేను గట్టిగా ఏకీభవిస్తున్నాను"అని ఆయన వ్యాఖ్యానించారు.

"కాంగోలో సమితి హాజరుగా ఉన్నప్పుడే శాంతి స్థాపనకు అవకాశం ఉంది.

కాంగోలో శాంతి భద్రతలను, స్థిరత్వాన్ని పునరుద్ధరించటానికి సమితి ఒక్కటే శరణ్యం కాకపోయినా, అది అత్యుత్తమమైన సాధనమని చెప్పవలసి ఉంటుంది.

కాంగోలో స్వతంత్రంగా ఎవరైనా జోక్యం చేసుకునే పక్షంలో దానిని ప్రతిఘటించవలసిన కర్తవ్యం అమెరికా తదితర సమితి సభ్యుల మీద వుంది" అని శ్రీ కెన్నెడీ స్పష్టం చేశారు.

తమ ప్రకటన పత్రంలో అగ్యతుడు యింకా ఈ విధంగా పేర్కొన్నారు:

"అమెరికా తన సంగతి తానుమాట్లాడగలదు. కానీ ప్రతి దేశానికి భద్రత ఉంటుందన్న హామీ యివ్వటానికిగాను ఐక్యరాజ్యసమితి వ్యవస్థ ఒకటి అక్కడ వుంది. అలాంటి వ్యవస్థను ధ్వంసం చేయటానికి జరిగే ఎలాంటి యత్నమైనప్పటికీ అది పెద్ద, చిన్న సమస్త దేశాల స్వాతంత్ర్య భద్రతల మీద సూటిగా దెబ్బ కొట్టటమే అవుతుంది.

కాంగో అంతరంగిక వ్యవహారాలలో ఎవరైనా స్వతంత్రంగా జోక్యం కల్పించుకోగల ప్రమాదాన్ని గురించి నాకు మహా ఆందోళనగా ఉంది.

అంతటి ప్రమాదకరము బాధ్యతా రహితము అయిన చర్యను తీసుకోవాలని ఏ ప్రభుత్వమైనా నిజంగా ఆలోచిస్తున్నదని నేను నమ్మలేకుండా ఉన్నాను.

అమెరికా వైఖరిపై అపోహకు తావులేదు

అలాంటి ఘటనే గనుక సంభవిస్తే అమెరికా వైఖరిని గురించి ఎవరికీ ఏ విధమైన అపోహగానీ ఉండదనీ నేను స్పష్టం చేయదలచుకున్నాను."

కాంగోలో సమితి ఉనికిని అమెరికా బలపరచి ఉన్నదనీ, యిక ముందు గూడ బలపరుస్తూనే ఉంటుందని అగ్యతుడు కెన్నెడీ ఖండితంగా ప్రకటించారు.

వోటు బలాన్నిబట్టి, సమితి సర్వసభ్యసమావేశంలో స్థానం కల్పించిన కసవుబూ ప్రభుత్వమే కాంగోకు అంతటికి ప్రాతినిధ్యం వహించగల చట్టబద్ధమైన ఏకైక ప్రభుత్వంగా అమెరికా భావిస్తున్నది.

ఛార్జీలు పెంచకుండా రైల్వే బడ్జెట్ ప్రతిపాదన

$8\frac{1}{2}$ కోట్లు మిగులు: స్వల్పప్రమాణంలో రవాణా చేసే సరుకులపై రెట్టింపు సర్ ఛార్జీ

ప్రయాణీకుల సదుపాయాలకు రు 3 కోట్లు, సిబ్బంది సౌకర్యాలకు 24 కోట్లు

1961-62 ఆదాయం 449 కోట్లు, ఖర్చు 332 కోట్లు: జనరల్ రెవెన్యూకు 65 కోట్ల 34 లక్షలు బదలాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : వచ్చే ఆర్థిక సంవత్సరంలో రైల్వే ప్రయాణీకుల చార్జీలుగానీ; సరుకు రవాణా ఛార్జీలుగానీ మారబోవని రైల్వేలమంత్రి శ్రీ జగ్జీవన్‌రాం ఇవ్వాళ లోక్‌సభలో ప్రకటించారు.

అయితే చిన్న స్వల్ప ప్రమాణంలో పంపే సరుకుల రవాణాపై మాత్రం సర్‌ఛార్జీ మరో 10% పెంచదలచినట్లు వెల్లడించారు. బొగ్గు రవాణా విషయంలో కనిస ఛార్జి ఇప్పటి వలె 72 కిలోమీటర్లకుగాక, 42 కిలోమీటర్లకే విధిస్తారు.

1961-62 సంవత్సరానికి రైల్వే బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ, రైల్వే కన్వెన్షన్ కమిటీ సిఫార్సులు ననుసరించి తరుగునిధి కాతాకూ, ఇతర కాతాలకూ ఎక్కువ మొత్తాలు జమవేసినప్పటికీ కూడా రైల్వేల ఆదాయంలో 8.64 కోట్ల రూపాయలు మిగులు తేలగలవని అంచనావేసినట్లు ఆయన తెలిపారు.

రైల్వే ప్రయాణీకుల సదుపాయాలకు 3 కోట్లు పైచిలుకు, సిబ్బంది సౌకర్యాలకు సుమారు 24 కోట్లు కేటాయించారు.

శ్రీ జగ్జీవన్‌రాం ఇంకా ఇట్లా అన్నారు:

రైల్వే కన్వెన్షన్ కమిటీ తరుగునిధికి ఎక్కువసొమ్ము కేటాయించాలనీ, మామూలు ఆదాయపు కాతాకు రైల్వే ఆదాయంనుంచి ఎక్కువ సొమ్మును బదలాయించాలనీ సిఫార్సు చేసింది. ఆ సిఫార్సును గత డిసెంబరులో పార్లమెంటు ఆమోదించింది.

ఆ కేటాయింపులే కాక, రాష్ట్రాలకు పంచేనిమిత్తం నిరీతంగా సుమారు 12.5 కోట్ల రూపాయల మొత్తాన్ని మామూలు ఆదాయపు కాతాకు జమ వేస్తున్నాము. ఇది ప్రయాణీకులపై విధించే పన్నుద్వారా వసూలు అయే మొత్తానికి బదులుగా ఇవ్వబడుతోంది. ఇకమీదట ప్రయాణీకులపై పన్నును ప్రయాణ ఛార్జీలలో కలిపివేయుట మవుతుంది. అట్లా చేయటం వల్ల పని సుకరమవుతుంది.

వచ్చేయేడాది మొత్తంమీద ప్రయాణీకుల ఛార్జీలుగానీ, సరుకు రవాణా ఛార్జీలుగానీ మారబోవు. చిన్న చిన్న కన్‌సైన్‌మెంట్లపై వసూలు చేస్తున్న ప్రత్యేక సర్ ఛార్జీని నూటికి పదినుంచి ఇరవైకి హెచ్చించట మవుతుంది. ఈ చిన్న కన్‌సైన్‌మెంటు రవాణా రైళ్ళమీద ఆట్టే జరగకుండా చేయటానికి ఇట్లా చేయబోతున్నాము.

చిన్న కన్‌సైన్‌మెంట్ల రవాణా సందర్భంలో ఎక్కువ శ్రద్ధవహించవలసి వున్నందువల్ల వీటిద్వారా వచ్చే ఆదాయంకంటే ఇందుకు అయేఖర్చు ఎక్కువగా వుంటూవుండటంవల్ల ఇది తలపెట్టాము.

ఇదేకారణంవల్ల బొగ్గు రవాణాకు కనీసం వుండవలసిన దూరాన్ని 42 కిలోమీటర్ల నుంచి 70 కి పెంచనుద్దేశించాము. కొద్ది దూరాలకు రవాణా అయే బొగ్గుపై కనీసం టన్నుకు 5 రూపాయలు ఛార్జీ వసూలు చేయబడుతుంది. ఇప్పుడు ఇది రు. 4.25 నుంచి రూ. 4.98 వరకూ వుంటోంది.

ఈ మార్పులవల్ల ఈ రవాణాకొద్దు మార్గానికి మారకపోతే రైల్వేలకు అదనంగా వచ్చే రాబడి కొంచెంగానే వుంటుంది.

ఇక వచ్చే సంవత్సరం, సరుకు రవాణా మరొక 15 మిలియన్ టన్నుల మేరకు హెచ్చుగలదనీ, ప్రయాణీకుల ద్వారా వచ్చేది కొంచెం పెరగగలదనీ భావించి వేసిన అంచనా ప్రకారం ఆదాయం రూ. 499 కోట్లు వుండగలదు. ప్రయాణీకులపై పన్నుకు బదులు రాష్ట్రాలకు ఇచ్చేందుకు కేటాయించే 12.5 కోట్లు పోను ఆదాయం 486.5 కోట్లు వుంటుంది. సవరించిన అంచనాల ప్రకారం వర్తమాన సంవత్సరపు ఆదాయం రూ. 458 కోట్లు.

పోతే వచ్చే ఏడాదికి ఖర్చు రూ. 332.53 కోట్లు వుండగలదు. అంటే ఈ యేడాదికంటే 6.22 కోట్లు అధికం.

ఈ అదనపు ఖర్చు అంచనా వేయటంలో బొగ్గు ధర పెరుగుదల, కార్మిక సంక్షేమ నిధికి కేటాయింపు, ఇతర వస్తువుల ధరలు పెరిగగల అవకాశం, అదనంగా పైనబడే బాధ్యతలు అన్నీ లెక్కలోకి తీసుకోబడినాయి.

1959-60 సంవత్సరానికి పూర్తి జమఖర్చులు ఇప్పుడు మనముంగు వున్నాయి. వాటినిబట్టి ఆ సంవత్సరం మొత్తం ఆదాయం 422.33 కోట్ల రూపాయలు, ఆ సంవత్సరానికి సవరించిన అంచనాప్రకారం రాగలనుకొన్న మొత్తం ఈ(422.03 కోట్లు) ఈ దరిదాపులోనే వుంది. 59 60 కి నికరంగా తేలిన మిగులు 20.12 కోట్లు. సవరించిన అంచనాప్రకారం రాగలదను కొన్నది 14.75 కోట్లు మాత్రమెఅయితే వేతనసంఘం సిఫార్సుల ప్రకారం ఆ సంవత్సరం కాపతు, సిబ్బందికి చెల్లించవలసిన బకాయి నెక్కిలోకి తీసుకొంటే ఈ మిగులు సుమారు 12 కోట్లు మాత్రమే కాగలదు.

60.61 కి అంచనాల సవరింపు

పోతే, వర్తమాన సంవత్సరం విషయంలో సవరించిన అంచనాలప్రకారం ప్రయాణీకులవల్ల రాబడి 130.97 కోట్లు వుండగలదను కొంటున్నాము. బడ్జెట్‌లో నుంచించివున్నది 125.50 కోట్లు మాత్రమే. ఇతర రవాణాలవల్ల సుమారు 2 కోట్లు, చిల్లర పద్దులక్రింద సుమారు 1.38 కోట్లు అదనపు ఆదాయం రాగలదు చిల్లర పద్దులలో ముఖ్యమైంది ప్రయాణీకులకు తిండి, చిరుతిండి విక్రయించే కాంట్రాక్టు ఈ సంవత్సరానికి 4 వ పేజీ చూడుడు

డాక్టర్ వి.ఎస్. కృష్ణ మృతి

గుండెపోటువల్ల ఆకస్మిక అస్తమయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16:— విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వి. ఎస్. కృష్ణ ఈఉదయం గుండెపోటు వచ్చి హఠాత్తుగా మరణించారు.

కేంద్ర విద్యామంత్రిగదిలో ఒక సమావేశంలో పాల్గొంటూవుండగా గుండెపోటువచ్చింది. వెంటనే మరణించారు

డా॥ కృష్ణ వయస్సు 48 సంవత్సరాలు. డా॥ సి. డి. దేశ్‌ముఖ్ స్థానే వీరు విశ్వవిద్యాలయాల గ్రాంట్లసంఘాధ్యక్షులుగానియుక్తులైనారు. అంతక్రితం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్ భూముల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకమతాల గరిష్ఠ పరిమితుల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. భూఖామందులకు, కౌలుదారులకుకూడా ఈ బిల్లు వర్తిస్తుంది. ప్రస్తుత కమతాలపైన, మున్ముందు సంపాదించబోయేవాటికికూడా బిల్లువర్తిస్తుంది.

పార్లమెంటు సభలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: పార్లమెంటులో రైల్వే బడ్జెట్ సమర్పితమైన తిరువాతి సర్వ జరగకుండానే సూర్యగ్రహణ కారణంగా ఉభయ సభలూ వాయిదా పడ్డాయి.

రైల్వే బడ్జెట్ సంగ్రహరూపం

(కోట్ల రూపాయలలో)

	1959-60	60-61	61-62
మొత్తం ఆదాయం	422.33	458.00	499.02
మామూలు నిర్వహణ ఖర్చులు	289.52	326.31	332.53
చిల్లర ఖర్చులు	13.16	15.91	14.88
అరుగుతిరుగుల నిధికి	45.00	45.00	65.00
పని జరుగుతున్న రైలుమార్గాలకు చెల్లించినది	0.10	0.09	0.13
మొత్తం	347.78	387.31	412.54
రైల్వేల నికరాదాయం	74.55	70.69	86.48
జనరల్ రెవెన్యూ ఖాతా కిచ్చినది	54.43	56.66	65.34
ప్రయాణీకులఛార్జీలపై వసూలుచేసినన్నుకుబదులుగాఇచ్చేది	—	—	12 50
	20.12	14.03	8.64

భాయీసాబ్

"యువతి అందాన్ని పొగిడావనుకో; ఉబ్బితబ్బిబ్బైపోతుంది; కవి కుమారుణ్ణి పొగిడితే, నీకు భృత్యుడైపోతాడు! తెలిసిందా? అన్నట్లు మనపై అధికారి గ్రామాభ్యుదయం మీద కవిత్వం వెలిగిస్తున్నాడట నీకు తెలుసా?"

మీకు నమ్మకమైన నీలగిరి తైలం కావాలంటే
కేమిల్ బ్రాండ్ వాడండి
అది కల్తీలేనిది
S.d.Rao



Annual Inventory Sale
once a year only
from To Day

మీకు, మీ కుటుంబమునకు
కావలసినన్ని వస్త్రములు భారీయెత్తున
నిసలైన తగ్గింపు రేట్లలో కొనండి.

స్త్రీలకు :
దిగుమతి అయిన ముద్రించిన నూలు వస్త్రములు గజం రు 2-75నుండి.
ఇంగ్లీషు లోలియ, ఫెర్గూసన్ వాయిల్స్-తగ్గింపు 10%
కొద్దిగా పాపులో నలిగిన చీరలు ధరలు మిక్కిలి తక్కువ.
రెడిమేడ్ ఉడుపులు
పర్టులు, బుష్ షర్టులు అనేక రకములు 1 టికి రు 6-75
అందమైన బెల్టులు 1 టికి 1-75
నిల్వలు
2000 పై బడిన నిల్వపరకు ధరలు చూడకనే విక్రయింపబడును.

పురుషులకు :
బరిజబల్ బాంబూ పాప్లిన్ గజం రు 14·50
ఫాన్ కలర్ గజం రు 3·50
ఇంగ్లీషు తెలుపు పాప్లిన్ రెగులర్ స్కర్టింగ్ గజం రు 3·50
10% తగ్గింపు
దిగుమతి చేయబడిన సువాసన ద్రవ్యములు క్రొత్త బ్రాండ్లు
20% తగ్గింపు
అన్నిరకములైన పిల్లల ఉడుపులు అనేకరకముల విదేశీబొమ్మలు

ఇండియా శిల్కు హౌస్
192, మౌంట్ రోడ్, మదరాసు-2

రాజా ప్రత్యేక వ్యాయామ

ఆరోగ్యం, గర్భవాలం, కాలవాతం, హర్నియా వత్యాగా వారోగ్యము పొందుట కొరకు ఉచితంగా 15 రోజుల ఇచ్చి రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా రాజాలాగా, కాలవాతకు ఉచితం.
మీ శి. పి. ఆయుర్వేద నమాజం, సిరిపేటి, నెల్లూరు జిల్లా.

మెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తుకు సంబంధించిన కెకెండరీ స్కూల్సుకు మరియు ఆఫీసులకు సరఫరా చేయుటకు కావలసినగోవనడియూరములను, మరియు అలాగనే టెంపిసులను సరఫరా చేయుటకు సీలు వేసిన టెండర్లు 17-2-61వ తేదీలోగా చేరునట్లు పంపకోరడమైనది. టెండరుఫారములను మరియు మరతులను, ప్రతి ఫారమునకు రూ. 2/-లు చెల్లించి పొందవచ్చును.

(సం) అధిల్ జేగ్,
సెక్రటరీ.

పశ్చిమగోదావరి జిల్లా పరిషత్, ఏలూరు.

వేలం నోటీసు

పాయకరావుపేట పంచాయితి

తే 21-2-61 దీ మధ్యాహ్నం 2 గంటలకు ఈక్రింద నమోదుచేసిన బహిరంగ వేలం వేయబడును.

నెం.	వివరము	ధరావత్తులు
1.	1961-62 సం॥ లోజువారి మార్కెట్టు రుసుములు వసూలు	రు 200
	మోతుబరి పర్తీఫికెట్టు	రు 15000
2.	Do సం॥నకు సర్రయ్యా చెరువులోని చేపలు పెంచి పట్టు	
	కొను హక్కు వగైరా	రు 50
3.	Do సం॥నకు సరయ్యా చెరువు గట్లుపెన్నుమామిడి, కొబ్బరి చెట్ల ఫలసాయం	రు 50
4.	ఆర్డరులోనున్న చిన్న రబ్బిష్ బండి	రు 25
5.	తీసివేసిన బిధి దీపములలాంతర్లు చిమ్నీలు, ప్రేములు, వగైరాలు-ఆర్డరులోవున్నవి.	రు 50

షరా: ఇతర వివరములకు పంచాయితీ ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును. (సం) కె. శేషగిరిరావు, తే 11-2-61 దీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

కమలాపురం బ్లాకు పంచాయతి సమితి ప్రకటన

కమలాపురంలోని కృత్రిమ వీర్య ప్రదానకేంద్రము (Artificial Insemination centre) నకు కావలసిన వస్తు సామగ్రి, పర్నీచరు, సప్లయి చేయుటకు సీలు వేసిన టెండర్లు 1961 సం॥ ఫిబ్రవరి 25 తేది పాయంత్రం 8 గం॥ వరకు బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరుగారిచే స్వీకరింపబడును. వాటిని అదేరోజు సాయంత్రం 4 గంటలకు ఆయనచే తెరువబడును.

వస్తుసామగ్రి షెడ్యూలును ఆఫీసు నుంచి పోస్టుద్వారా పొందవచ్చును. టెండరుయొక్క విలువ ప్రతి వస్తువు యొక్క విలువ పరిశీలింపబడును.

మొదటి స్థాయి సమితి వారి చే టెండర్లు అంగీకరింపబడును.

పై స్థాయిసమితి వారు టెండర్లను వేటినైనను కారణములను తెలియబఱచక నిరాకరించుటకు హక్కును గలిగియున్నారు.

సరియైన కారణమును తెలుపక ఉపసంహరించుకొనబడిన టెండరుదార్లు రాబోవు టెండర్లు నిరాకరింపబడును.

వస్తుసామగ్రి కమలాపురం రైల్వే స్టేషనువరకు(F.O.R)వారి స్వంతఖర్చులతో చేరునట్లుగా పంపవలయును.

కొరబడిన వస్తుసామగ్రిని 26-3-1961 నాటి లోపుగా పంపవలయును.

(Sd) బి. సి. సుబ్బయ్యశ్రేష్ఠి,
బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరు,
కమలాపురం.

కసింకోట పంచాయతి సమితి టెండరు నోటీసు

ఈ క్రింద వివరింపబడిన పనులకు యీ క్రింది సంతకము దారుచే 20-2-61 తేదీ మ॥ 8 గంటల వరకు పంచాయతి సమితి ఆఫీసులో సీలువేసిన కవర్లలో టెండర్లు అందుకొనబడును. సదరు కవర్లపై పని పేరు వ్రాయవలెను. 18-2-61 తేదీ వరకు అన్ని పని దినములలోను పంచాయతీ సమితి ఆఫీసునుండి టెండరు షెడ్యూళ్లు, ఆయా పనికి యెదురుగా తెలిపిన ఖరీదు (యీ సొమ్ము తిరిగి రాదు) చెల్లించి పొందవచ్చును.

ప్రైజరు చలానుద్వారా టెండరు డిపాజిట్టు చెల్లించక, మరియు టెండరు నకు చలానాను జతపరుచక, టెండర్లు పంపువారి టెండర్లు వెంటనే నిరాకరింపబడును. టెండర్లను బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసు 20-2-61 తేదీన సా॥ 4 గంటలకు తెరచెదరు. కంట్రాక్టు ఫారము: కే. 2. ఏ కారణములు తెలుపకనే బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసరు యే టెండరునుగాని లేక అన్ని టెండర్లను నిరాకరించే అధికారము కలిగియున్నారు.

నెం.	పనిపేరు	టెండరు ఫారం ధర	ఎర్నెస్టుసొమ్ము
1.	బయ్యవరం పాఠశాల భవనమునకు మరామత్తులు	రు 2.04	రు 67
2.	కసింకోట 1 వ నెంబరు ప్రాథమిక పాఠశాల మరామత్తులు	రు 2.04	రు 50
3.	1960-61 సం॥ లో చరవడ రోడ్డు మెయింటెనెన్సు పనులు	రు 2.04	రు 50
4.	కసింకోటలో ఆర్టిఫిషియల్ ఇన్ సెమినేషన్ సెంటరునకు బిల్డింగు కట్టుట	రు 5.10	రు 183
5.	కసింకోట-బంగారుమెట్ట రోడ్డులో 6/0 మైలుపద్ద కల్వర్టు కట్టుట	రు 5.10	రు 318

రిజిస్టరు కంట్రాక్టర్లుగాని టెండరరు, టెండరు పెటబడలచినచో, అనకాపల్లి డివిజనల్ ప్రైజరీలో, కసింకోట పంచాయతీ సమితి ఫండు ఖాతాకు రు 25/ కంట్రాక్టు రిజిస్ట్రేషన్ ఫీజు క్రింద డిపాజిట్టుగా చెల్లించి పొందిన చలానను, తేదీవారీబారు సంతకముగల సాల్వెంసీ సర్టిఫికేటును టెండరుకు జతపర్చి పంపవలెను.

బ్లాకు డెవలప్ మెంటు ఆఫీసర్,
కసింకోట. 11-2-61

ఆంధ్ర పంచాయతులా

(పంచాయతీ చట్టము, రూల్సు అర్థమ నూలిన మార్పులతో క్రొత్త కూర్పు)
రచయిత: యిం. యల్. జనార్దనరావు
పి.డి.సి. (ప్రభుత్వం సహాయ కార్యదర్శి.
వెల: రు 10-00 (పోస్టేజి కొరకుంచి)
ఈ పుస్తకము పంచాయతీలు కొనుటకు ప్రభుత్వము ఆమోదించి, కాపీలువలయు వారు క్రింది నిలాసమునకు వ్రాయుడు.
ఇ. ఎల్. జనార్దనరావు 211/3 RT విజయనగర్ కాలనీ. హైదరాబాదు-4.

జగపతిసగరం గ్రామపంచాయతీ వేలం నోటీసు

జగపతి నగరం గ్రామ పంచాయతీ ఎరియాలోని (1) కిర్లంపూడిరోజువారీ మరియు వారపుమార్కెట్టు, (2) కొట్టు స్టాండు (3) కమేళా (4) పశువుల సంతలలో 1961-1962 సం॥నకు రుసుములు వసూలు చేసుకొనే హక్కులు, తి 25-2-61 తేదీ శనివారమధ్యాహ్నం 3-00 గం॥ కు పంచాయతీ ఆఫీసులో, కార్యనిర్వాహకాధికారిచే బహిరంగ వేలం వేయబడును. సదరు వేలంలో పాల్గొనదలచినవారు, అందుకని నిర్ణీతమైన డిపాజిట్టు చెల్లించి పాటలో పాల్గొనవలెను. మిగిలిన విషయములు ఆఫీసుపనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

10-2-1961 జగపతినగరం
(కార్యనిర్వహణాధికారి)
జగపతినగరం పంచాయతీ.

నరసారావుపేట మునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈక్రింది సంతకముదారుచే గాని, లేక వారి అధికారము పొందినవారిచే గాని, మునిసిపల్ ఆఫీసులో 24-2-61 తేదీన మ 12 నుండి 4 గంటలవరకు యీ క్రింది పనులకు సీలు వేసిన టెండర్లు అందుకొనబడును. పై పనులకు చెందిన టెండరు పరతులు, (డిపాజిటు చెల్లించవలెను) షెడ్యూళ్లు కావలసినవారు, ఒక్కొక్క పనికి గుర్ వంతున మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి పొందవలెను.

1. మునిసిపల్ గాంధీ ఎన్టి మేటు పార్శ్వవకు ఎదురుగా కొయగూర లమార్కెట్టు కట్టుట రు 28000
2. ఏజెంట్ టాకీస్ యెదురుగా స్టాల్సునకు గదులు కట్టుట రు 9300
3. సినిమా హాలు రోడ్డు ప్రక్కగా బంకు స్టాల్సు కట్టుట రు 14000

కె. సత్యనారాయణ,
మునిసిపల్ కమిషనరు
నరసారావుపేట, గుంటూరుజిల్లా.

కావలెను

మద్రాసు, ఆంధ్ర, మైసూరు, మలబారు రాష్ట్రములలోని ప్రతిజిల్లా ముఖ్య పట్టణములలోను యీ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరడమైనది.

1. డిస్ట్రిక్టు మేనేజర్లు: జీతము స్కేలు రు 250-20-350-25-500 అర్హతలు-I వ తరగతి ఆనర్సు డిగ్రీ.
2. బ్రాంచి మేనేజర్లు: జీతము స్కేలు రు 200-10-250-15-400 అర్హతలు-I వ తరగతి బి. ఎ. లేక బి. కామ్.
3. గుమాస్తాలు: జీతము స్కేలు రు 85-5-125-8-165 అర్హతలు-ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష, షార్టహాండ్ & టైపురైటింగు వచ్చియుండవలెను.
4. ఫీల్డు ఆఫీసర్లు: జీతము స్కేలు రు 90-3-120-2-140 అర్హతలు-ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష.
5. ఫీల్డుమెన్: జీతము స్కేలు రు 70-3-82-5-100 అర్హతలు-4 ఫారం పరీక్ష అయివుండవలెను.

1, 2, 3, ఉద్యోగములకు స్త్రీలుకూడా దరఖాస్తుచేయవచ్చును. రు 1/-కి క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరును స్టార్ ఆఫ్ గోహిని కార్పొరేషన్‌వారి పేర తీసి పంపుచూ, దరఖాస్తుపంపి, సదరు దరఖాస్తును భర్తిచేసి 1-3-61 తేదీన గాని ఆలోపుగా కానీ స్టార్ ఆఫ్ గోహిని కార్పొరేషన్, సి. బి. నెం. 2854, మద్రాసు-24 వకు పంపవలెను.

జనరల్ మేనేజరు.

కావలెను

మద్రాసు, ఆంధ్ర, మైసూరు, మలబారు రాష్ట్రములలోని ప్రతిజిల్లా ముఖ్య పట్టణములలోను యీ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరడమైనది.

1. డిస్ట్రిక్టు మేనేజర్లు: జీతము స్కేలు రు 250-20-350-25-500 అర్హతలు-I వ తరగతి ఆనర్సు డిగ్రీ.
2. బ్రాంచి మేనేజర్లు: జీతము స్కేలు రు 200-10-250-15-400 అర్హతలు-I వ తరగతి బి. ఎ. లేక బి. కామ్.
3. గుమాస్తాలు: జీతము స్కేలు రు 85-5-125-8-165 అర్హతలు-ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష, షార్టహాండ్ & టైపురైటింగు వచ్చియుండవలెను.
4. ఫీల్డు ఆఫీసర్లు: జీతము స్కేలు రు 90-3-120-2-140 అర్హతలు-ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష.
5. ఫీల్డుమెన్: జీతము స్కేలు రు 70-3-82-5-100 అర్హతలు-4 ఫారం పరీక్ష అయివుండవలెను.

1, 2, 3, ఉద్యోగములకు స్త్రీలుకూడా దరఖాస్తుచేయవచ్చును. రు 1/-కి క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరును స్టార్ ఆఫ్ గోహిని కార్పొరేషన్‌వారి పేర తీసి పంపుచూ, దరఖాస్తుపంపి, సదరు దరఖాస్తును భర్తిచేసి 1-3-61 తేదీన గాని ఆలోపుగా కానీ స్టార్ ఆఫ్ గోహిని కార్పొరేషన్, సి. బి. నెం. 2854, మద్రాసు-24 వకు పంపవలెను.

జనరల్ మేనేజరు.

క్రీడారంగం

వెస్టిండీస్‌పై ఏకీలో ఆస్ట్రేలియా విజయం

వెస్టిండీస్ 292, 32 ; ఆస్ట్రేలియా 356, 258.

మెల్బోర్న్, ఫిబ్రవరి 15: ఇక్కడ జరిగిన ఆఖరు టెస్టులో ఆస్ట్రేలియా, రెండు వికెట్లతో వెస్ట్ ఇండీస్‌ను ఓడించి, టెస్టు క్రికెట్ చరిత్రలోనే మహాఉద్వేగవంతమైన విజయాన్ని సాధించింది.

తుదిస్కోరు: వెస్ట్ ఇండీస్ 292; 321. ఆస్ట్రేలియా 356, ఎనిమిది వికెట్లకు 258.

క్రిందటి నాలుగు టెస్టులలో ఒకటి టై, ఒకటి డ్రా కాగా ఉభయులు చెరి ఒక టెస్టును గెల్చుకొని ఉండటాన్నిబట్టి, యీ అయిదవ ఆఖరు టెస్టు ఫలితాన్ని క్రీడా ప్రపంచం యావత్తూ ఎంతో ఆదుర్దాగా ఎదురు చూసింది. అలాంటి తరుణంలో నేటి ఆట మంచి బిగువుగా నడిచి ఉన్నతి శిఖరాలను అందుకుంది.

మొదట్లో కొంత నేపు వారు, కొంత నేపు వీరు కిందా మీదా పడ్డతరువాతి ఆస్ట్రేలియా, సున్నితమైన పంథాలో ఆట ప్రారంభించింది. తొమ్మిది వికెట్లు చేతులో వుండగా వారు విజయం చేపట్టటానికి 201 పరుగులు అవసరమైనాయి.

ఎవరికి వారు గెలుపు సాధించాలని పోటాపోటీల మీద మిక్కిలి ఉద్విగ్నంగా ఆడారు. ఈ పోటీ మెల్బోర్న్ నగరాన్నే స్తంభింపజేసిందంటే అతిశయోక్తి కాదు.

గెలుపుకు 58 పరుగులు కావలసి ఉండగా 200 కు సగంటట్లు అవుటై కూర్చున్నది. బాట్స్‌మెన్ ప్రాణాలు ఉక్కిరి బిక్కిరి అయిపోతూ ఉండగా ఆరవ వికెటు 236 కు నష్టమైపోయింది. అట్లాగే 248 కి ఏడవది, 256 కు ఎనిమిదవదికూడా పడిపోయాయి. ఆఖరుకు స్టేడియం స్టేడియమ్ మునిగాళ్ళ మీద చేచి ఇరి ఆవేశంతో కరతాళధ్వనులు చేస్తూ ఉండగా మాకే, మార్టిన్ లు జై చేయగా ఆస్ట్రేలియా విజయం సాధించింది.

భీమవరం టెన్నిస్ టూర్నమెంట్లు

సత్యనారాయణ, భగవాన్ దాసులకు ట్రాఫీ

భీమవరం, ఫిబ్రవరి 15: భీమవరం బౌలింగ్ హాల్ క్రీడాసంఘం నిర్వహించిన అఖిలభారత టెన్నిస్ డబుల్స్ టూర్నమెంటు ఫైనల్‌లో కె. వి. సత్యనారాయణ, యన్. భగవాన్‌దాస్‌లు, డి. రామమూర్తి, బి. శేషగిరిరావులకు 6-4, 4-6, 6-4, 6-4 స్కోరుతో ఓడించి ట్రాఫీ సాధించారు.

ఈ ట్రాఫీని శ్రీ వేగేశన సోమరాజు బహూకరించారు. సింగిల్స్ ఫైనల్సులో కె. వి. సత్యనారాయణ, 6-1, 6-3, 6-3 స్కోరుతో యన్. భగవాన్‌దాస్‌ను ఓడించి శ్రీ హౌచ్. గంగాధర శాస్త్రి ట్రాఫీని గెల్చుకున్నారు.

బహుమతి ప్రధానసభకు ప్రిన్సిపల్ జిల్లామున్సిఫ్ శ్రీ యన్. నాగభూషణరావు అధ్యక్షతతో వహించారు. శ్రీ ఖరీసేట నాగభూషణం విజేతలకు ట్రాఫీలు, కప్పులు పంచిపెట్టారు. శ్రీయుతులు వేగేశనసూర్యనారాయణరాజు, కె. పురుషేశ్వరరావు, తటవర్తి కృష్ణమూర్తి గారలు వీటిని బహూకరించారు. శ్రీయుతులు తటవర్తి విశ్వేశ్వరరావు, హనుమంతరావు, జె. రంగరాజులు సమర్పించిన ప్రత్యేక కప్పులను దంతులూరి రామమూర్తిరాజు, శేషారావులకు బహూకరించారు. గాలి వెంకటస్వామి నాయుడు వందన సమర్పణచేశారు. ఈవిధమైన టూర్నమెంటులను నిర్వహించటంలోని సాధక బాధకాలను క్రీడాసంఘం అధ్యక్షులు శ్రీ వి. వి. సోమరాజు వివరించారు. ఆటగాళ్ల తరఫున శ్రీ భగవాన్‌దాస్ కృతజ్ఞత తెలియజేశారు.

గుంటూరు ప్రాంత పాఠశాలల పోటీలు

ఎమ్. నారాయణకు ఛాంపియన్‌షిప్

తెనాలి, ఫిబ్రవరి 10: గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, తూర్పు, పశ్చిమ కృష్ణా విద్య మండలాలుకల గుంటూరు రీజియనల్ సెకండరీ స్కూల్ ఆటల పోటీలు ఇటీవల సంగం జాగర్లమూడిలో జరిగినవి.

ఆ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. వి. సత్యనారాయణరాజు (వనంగిన్నూ) అంతర్జాతీయ ప్రమాణాన్ని అందుకొనేందుకు క్రీడలలో కృషిని వృద్ధి చెయ్యవలసిన ఆవశ్యకతను వివరించారు.

బాలుర పోటీలలో ఎమ్. నారాయణ (గుంటూరు జిల్లా) వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ సాధించారు.

తూర్పు కృష్ణాకు ఎథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ లభించింది.

గేమ్సులో జిల్లా ఛాంపియన్‌షిప్ గుంటూరు వరమైంది.

బాలికల పోటీలో బి. జి. విక్టోరియా (తూర్పు కృష్ణా) వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ సాధించింది.

జిల్లా ఛాంపియన్‌షిప్ పశ్చిమ కృష్ణాకు లభించింది. (స్వ. వి.)

నరసరావుపేటలో నన్నాసం

నరసరావుపేట, ఫిబ్రవరి 10: ఇటీవల గుంటూరులో జరిగిన రెవిన్యూ ఉద్యోగుల ఆటల పోటీలలో గెలుపొందిన నరసరావుపేట రెవిన్యూ డివిజనుకు చెందిన విజేతల సన్మాన సభ నర్సారావుపేట రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ యం. సాదుల్లాఖాన్ అధ్యక్షతన జరిగింది.

టీము ఛాంపియన్స్‌గా నర్సరావుపేట రెవిన్యూ డివిజనల్ టీమ్, జిల్లా పరిషత్తు టీమ్ సమానముగా పాయింట్లు సంపాదించినందున రోలింగ్ టీము ఛాంపియన్ కప్పును ఉభయులు చెరి ఆరుమాసములు ఉంచుకొనునట్లు ఏర్పాటు జరిగినది.

అక్టరక్రమా న్నునసరించి నర్సరావుపేట ప్రథమార్థమునకు కప్పును బహూకరించబడినది.

కబాడీ పోటీలలో విజేతలయి, కప్పు బహుమతి పొందిన ఆటగాళ్లు ఇతర పోటీలలో పాల్గొన్నవారు, స్థానిక పెద్దలు యీ సభలో పాల్గొన్నారు.

"క్రీడలలో పాల్గొని భవిష్యత్తులో అభివృద్ధిని సాధించాలని, విడివిడిగాకాక డివిజనల్ ఉద్యోగులందరు సమష్టిగా నైపుణ్యాన్ని సంపాదించటానికి కృషి చేయాలని, మూడు మాసముల కొక పర్యాయము అంతర్ మండల పోటీలను కేంద్రంలో జరుపుకొనుట మంచిదని, యీ విషయంలో వలయు సహకారము చేయగలమ"అని అధ్యక్షత వహించిన శ్రీ సాదుల్లాఖాన్ అన్నారు.

రాత్రి వైజ్ఞానిక ప్రదర్శనములు ఏర్పాటు చేయబడినవి. (స్వ.వి.)

బళ్ళారిలో ఆటల పోటీలు

బళ్ళారి, ఫిబ్రవరి 10: బళ్ళారిజిల్లా పాఠశాలల పోటీలు యిక్కడ జరుగగా, సీనియర్‌ల గ్రిగ్ ఛాంపియన్‌షిప్‌నకు హీరాసింగ్, జూనియర్‌ల ఛాంపియన్‌షిప్‌నకు ఆర్. వెంకటేశ్వరరావు, సీనియర్ బాలికల ఛాంపియన్‌షిప్‌ను గ్లెన్‌విల్సన్, జూనియర్‌ల గరల్స్ ఛాంపియన్‌షిప్‌ను ఆస్మా బేగం సాధించారు.

నరసరావుపేట, ఫిబ్రవరి 3: ఫిరంగిపురం సెంటు పాల్సు హైస్కూలు వారి క్రీడా వరణమున నరసరావుపేట మండల బాలికల ఇన్నురు స్కూళ్ల ఆటల పోటీలు జరిగినవి.

గెలుపొందినవారు:

త్రోబాల్: పార్టు గరల్సు హైస్కూలు—నరసరావుపేట, టెన్నికాయిట్: సెంటు ఆన్సు గరల్సు హైస్కూలు—ఫిరంగిపురం. బేస్‌బాల్: జిల్లా పరిషత్ గరల్సు హైస్కూలు—నత్తెనవల్లి.

స్టాండింగ్ బ్రాడ్‌జంప్: మారం మేరీ రాణి. 75 మీటర్ల డ్యాష్: ఎం. మేరీ సుమతి, 50 మీటర్ల స్కిప్పింగ్: ఎం. మేరీ సుమతి, బాల్‌తో: జి. ఎలిజబెత్, 4 50 మీటర్లు షటిల్ రిలే: జిల్లా పరిషత్తు గరల్సు హైస్కూలు, నత్తెనవల్లి.. ఛాంపియన్‌షిప్ జి. ఎలిజబెత్తు, ఫిరంగిపురం

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ: 7; మ: 1-50; సా: 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ: 8; మ: 1-30; సా: 6; రా: 9]

శుక్రవారం, ఫిబ్రవరి 17

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ: 6—30 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: దేవిస్తుతి. 7—15 టి. సులోచన: వీణ, 7—40 (విజయవాడ నుండి రిలే), 8—15 హిం. వా, 8—30 హిందూస్థానీ సంగీత శిక్షణ: రాగ్ హామీర్.

మ: 12—30 (విజయవాడ నుండి రిలే) 1—00 స్త్రీ సంసార్ (హిందీ), 1—30 బాపూరావ్: ఖయాల్‌గాడ్ సారంగ్, 2—00 శంకరరావ్ బిజాపూర్: భాస్పురీ, 2—10 ఉ. వా, 2—20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2—50 వాతావరణ సూచన, 3—45 మాధ్యమిక పాఠశాలలకు.

సా: 6—00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6—15 వాటిక(ఉర్దూ) 7—15 గాంధి కథ (హిందీ), 7—30 (మద్రాస్ నుండి రిలే), 9—15 ఉ. వా, 9—30 (విజయవాడ నుండి రిలే), 9—15 సుగమ్ సంగీత్, 9—45 సుగమ్ సంగీత్, 10—00 బాపూరావ్: ఖయాల్ నాయక్ కన్నడ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(49.02 మీటర్లు)

ఉ: 6—30 ఎ వలె.

(30.86 మీటర్లు)

మ: 12—30 ఎ వలె, 1—00 పి. కుప్పుస్వామి: వయొలిన్, 1—30 ఎ వలె, 2—10 క్లారినెట్: నిలయ విద్వాంసుడు, 2—20 టి. సులోచన: వీణ, 2—50 వాతావరణ సూచన, 3—45 ఎ వలె,

(60.12 మీటర్లు)

సా: 6-00 ఎ వలె, 6—15 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7—30 ఎ వలె, 9—15 భక్తిమకరంద: లలితసంగీ, 9—30 ఎ వలె, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నిజయవాడ

(357.1 మీటర్లు)

ఉ: 6—30 తెలుగు దేశమా (ఇంద్రగంటి) దేశభక్తి గేయం, 6—40 (హైదరాబాదు నుండి రిలే), 7—15 హైదరాబాద్ వలె, 7—40 గాంధిజీ జీవితగాథలు, 8—15 హిం. వా,

మ: 12—30 కార్మికుల కార్యక్రమము, 1—00 సి. మునిరత్నమ్మ, 1—30 లలిత సంగీతం, 3—30 శ్రోతలు కోరిన పాటలు, 3—45 మాధ్యమిక పాఠశాలలకు, 4—15, వాతావరణ సూచన.

సా: 6—00 స్థానిక ప్రకటనలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—15 గ్రామస్థుల కార్యక్రమము, 7—30 (మద్రాసు నుండి రిలే), 9—15 త్యాగరాజ కృతి సమర్పాయం, 9—30 మైత్రి మహిమ: నాటిక, 9—45 సి. మునిరత్నమ్మ, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ: 6—55 మంగళగానం, 7—00 తుదిస్పిడల్‌గల్, 7—10 నేటి కార్యక్రమ వివరణ (తమిళము), 7—15 త. వా, 7-30 నాదస్వరం (తిరుచ్చి నుండి రిలే), 8—00 మధుర గీతం.

మ: 12—30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము), 1—00 కదంబము, 1—30 గానమంజరి, 1—40 జీతమంజరి, 2—00 ఉన్నత పాఠశాలలకు (తమిళము), 2—40 వాతావరణ సూచన.

సా: 5—30 ముఖవీణ: నిలయ విద్వాంసుడు, 5—45 గాంధి కథ, 6—00 భజన్, 6—05 ప్రాంతీయ శీయిదిగల్, 6—15 (తిరుచ్చి నుండి రిలే), 7—15 త. వా, 7—30 సంధ్యావందనం శ్రీనివాసరావు, ఆర్. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్, 9—00 వాద్యగోష్ఠి, 9—15 కదంబం, 9—30 మెల్లిశై మెట్టుగల్, 9—45 సంగీతామృతం, 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 మీటర్లు)

ఉ: 6—55 ఎ వలె, 7—15 సంగీత సుందరి, 7—30 వినాయకర్ ఆకవల్: ఎం. ఎస్. సుబ్బులక్ష్మి.

మ: 12—00 కార్మికులకు (తమిళము), 12—30 ఎ వలె, 1—00 మాదర్ నిగష్టి, 1—40 గానమంజరి, 2—00 మధురగీతం, 2—10 ఎ వలె.

సా: 5—30 పాశ్చాత్య సంగీతము, 5—50 స్థానిక ప్రకటనలు (ఆంగ్లము), 6—00 ఆం. వా, 6—05 ఎ వలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళము) 6—20 రాజలక్ష్మి నరసింహన్, 7—15 సంగీతమాల, 7—30 ఎ వలె, 9—15 ఆంగ్ల ప్రసంగము, 9—30 పాశ్చాత్య సంగీతము, 10—30 ప్రసార సమాప్తి.

మహిళలకు విడిగా మూడు సాంకేతిక విద్యాసంస్థలు

రాష్ట్రంలో ఏర్పాటు: ఏలూరులో విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు వివరణ

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 10: మూడవ ప్రణాళికా కాలంలో స్త్రీలకు ప్రత్యేకంగా సాంకేతిక విద్య గరపే నిమిత్తం రాష్ట్రంలో నాలుగు పాలిటెక్నిక్ సంస్థలను ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేశామని విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు నిన్న ఇక్కడ స్థానిక సెంట్ థెరిసాస్ స్త్రీలకళాశాల వార్షికోత్సవసభలో చెప్పారు.

శ్రీ పట్టాభిరామారావు వార్షికోత్సవ సభకు అధ్యక్షతవహించడానికి యిక్కడకు రాగా, కళాశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎల్. డి. సాజా, కళాశాలపాలకవర్గం స్వాగతం తెలిపారు.

కళాశాల ఆవరణంలో ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు వలువురు పురప్రముఖులు, స్త్రీలు విచ్చేశారు. శ్రీ ఎం. రామమూర్తి, జిల్లా జడ్జి శ్రీ ఇ. జగన్నాథాచారి, జాయింట్ కలెక్టర్ డా. ఎం. రంగయ్య, శ్రీమతి మూల్బూరు చుక్కమ్మ, శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య ముప్పగువారు పాజరైనారు.

ముప్పందు శ్రీ పట్టాభిరామారావు కళాశాల నూతనభవనాన్ని ఆవిష్కరించారు. ఈ భవనం ఎక్కువ కళాత్మకంగాను, దృఢంగాను, చౌకగానూ నిర్మించినందుకు ప్రశంసించారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీమతి డి. సాజా పాఠశాల నివేదిక చదివారు. ఈ సభలో శ్రీ పట్టాభిరామారావు ప్రసంగిస్తూ, తమ కళాశాలల పర్యవేక్షణాధికారంలో, సాధారణంగా స్త్రీలకళాశాలలు ఎక్కువ క్రమశిక్షణతో నిర్వహింపబడుచుండుటయేగాక, కళాశాలల పరీక్షాఫలితాలు కూడా స్త్రీలకళాశాలలో చాలా హెచ్చుగా వుంటున్న వన్నారు. ఆంధ్రరాష్ట్రంలో ప్రస్తుతం 6 మాత్రమే స్త్రీల కళాశాలలు ఉన్నాయని, అవి ఇంకా హెచ్చుగా ఏర్పడాలని, పురుషుడు విద్య నభ్యసిస్తే వాని తోనే పోతుందని, స్త్రీ తన పిల్లలకు విద్య గరపగల్గుతుందని అన్నారు.

తాము ఎక్కడకు వెళ్లినా, స్త్రీలు కూడా పురుషులవలె, అన్ని రంగాలలోనూ పని చేయగల అవకాశాలు ఎందుకు వారికి లభింపకూడదు అని ప్రశ్నిస్తున్నారని, నేడు విద్యావంతులైన స్త్రీలు సర్వసాధారణంగా వైద్యవృత్తి, న్యాయవాదవృత్తి, ఉపాధ్యాయ వృత్తులలోనే ఎక్కువ పనిచేస్తున్నారని, ఇతరవృత్తులలో కూడా ఎందుకు వారు ప్రవేశింపరాదన్న ప్రశ్న సమంజసమైనదే నన్నారు. అందువల్లనే 3 వ సంవత్సర ప్రణాళికలో స్త్రీలకు ప్రత్యేకంగా నాల్గు పాలిటెక్నిక్‌ను ఏర్పాటు చేయ ప్రభుత్వం సంకల్పించిందని, వీనిలో ప్రస్తుతానికి సైక్లరేడియో కోర్సు, డ్రాఫ్స్‌మన్ కోర్సు, రేడియో ఇంజనీరింగ్ బోధనా తరగతులు ఏర్పాటు చేయబడుతవని, ఇవి ఏర్పాటు చేయటంలో ఈ వృత్తులు అవలంబించు స్త్రీలు, ఎక్కువగా వర్యటన చేయవలసిన అవసరం ఉండదు అనే ఉద్దేశంతో చేయబడినవన్నారు. ఇటులని, స్త్రీలు ఇతర వృత్తులు అవలంబించరాదని ప్రభుత్వంవారి ఉద్దేశం కాదని, ఉదాహరణకు ఈ సంవత్సరం వరంగల్లు, ఇంజనీరింగ్ కళాశాలలో ఒక బాలిక కేరళనుండి వచ్చి విద్య నభ్యసిస్తోందని చెల్లడించారు. అలా ఎంతమంది అయినా చేయవచ్చునని ఈ కళాశాల చేగంగా అభివృద్ధిచెందుతూ, మంచి ఫలితాలను చూపిస్తున్నందుకు పాఠశాల అధ్యాపక వర్గాన్ని, విద్యార్థినులకూ అభినందిస్తున్నాను" అన్నారు.

అనంతరం మంత్రి కళాశాల విద్యార్థినీ వసతిగృహ నిర్మాణానికి చెరి రు. 1116—వితరణము యిచ్చిన శ్రీమతి మూల్బూరు సుధారాణి, శ్రీ ఈదర వేంకట్రామయ్య, శ్రీ సామవేదం జానకిరామశర్మగార్లను సన్మానించారు. శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్య (ఎం. పి.) కూడా ఉపన్యసించారు.

పాటశాల బాలికలు "శకుంతల" నాటక ప్రదర్శనాన్ని సామూహిక సంగీత ప్రదర్శనాన్ని యిచ్చారు. డాక్టర్ మూల్బూరు రంగయ్య వందనసమర్పణ చేశారు.

తనకల్లు సమితిలో బడ్జెటు నిరాకరణ

అనుకూలురు 17, వ్యతిరేకంగా 18 మంది

తనకల్లు, ఫిబ్రవరి 13: తనకల్లు పంచాయతీ సర్వసభ్య సమావేశం ఈనెల 10 వ తేదీన సమితి ఆఫీసులో జరిగింది. 36 మంది సభ్యులు సమావేశం

రు. 67 కోట్లకు అదనపు పద్దులు

పెట్టుబడి ఖర్చులకింద 3623 లక్షలు కేటాయింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 : ఈ సంవత్సరం జనవరి బడ్జెట్‌పై సంబంధించిన మూడవ విడత అదనపు పద్దులను (సప్లిమెంటరీ) నేడు పార్లమెంటుకు సమర్పించటం జరిగింది. ముత్తం రు. 67 కోట్ల 16 లక్షల పద్దులలోనూ పెట్టుబడి వ్యయంకింద రు. 36 కోట్ల 23 లక్షలు కేటాయించారు. అమెరికా నుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోటానికి అయ్యే ఖర్చులకు ముఖ్యంగా యీ మొత్తాన్ని వినియోగిస్తారు. రెవెన్యూ ఖాతాకింద విధించిన 27 పైచిలుకు పద్దులకు రు. 22 కోట్ల 43 లక్షలను ప్రత్యేకించారు. ఈ క్రింది ముఖ్యమైన పద్దులకు కేటాయింపులు యీ విధంగా ఉన్నాయి: ఇనుము, ఉక్కు సమ వ్యవస్థీకరణ నిధినుంచి ఉత్పత్తిదారులకు తిరితిరులకు చెల్లించటానికి రు. 784 లక్షలు; కేంద్ర పబ్లిక్ వర్క్స్‌శాఖకు రు. 480 లక్షలు; తంతి తపాలాశాఖ శాఖలకు రిన్యూయల్స్ రిజర్వునిధికి బదిలీలకింద రు. 248 లక్షలు; కేంద్ర పాలితప్రాంతాల హెచ్చు ఖర్చులకు రు. 191 లక్షలు; ఆహారధాన్యాల అమ్మకంలో కాశ్మీర్ ప్రభుత్వానికి చందిపించిన నష్టాలను భర్తీ చేయటానికి రు. 125 లక్షలు.

జనాభా లెక్కల విషయంలో అయ్యే ఖర్చులకు అదనంగా రు. 50 లక్షలు కేటాయించాలనే పద్దు ఒకటి యిందులో ఉంది.

అదనంగా లభించిన పనూళ్ళ మూలంగా, యీ పద్దుల్లో సగాచించిన రు.6716లక్షలమొత్తానికి రు.2591లక్షలు కలిసివస్తుంది. కాబట్టి సమాహార నిధి నుంచి రు. 4125 లక్షల మొత్తాన్ని మాత్రమే వినియోగిస్తారు.

బాన్స్‌వాడ్ తాలూకా స్వతంత్రపార్టీ

బాన్స్‌వాడ, ఫిబ్రవరి 10 : నిజాంబాదు జిల్లా బాన్సవాడ తాలూకా స్వతంత్ర పార్టీ కార్యకర్తలు శ్రీ కె. శేషాచార్యులు అధ్యక్షతన సమావేశమై క్రింది వారితో తాలూకా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. శ్రీయుతులు కోనేరు సుందర రామయ్య (అధ్యక్షుడు), డి. శ్రీరాములు (ఉపాధ్యక్షులు), పాయవనేని భద్రయ్య ((ప్రధాన కార్యదర్శి), కె. నత్యనారాయణ (సహాయ కార్యదర్శి), కోడాలి బసవయ్య ((ప్రచార కార్యదర్శి), తులమంచిలి నత్యనారాయణ (కోశాధిపతి), యూసూబ్, కృష్ణారావు, హనుమంతరెడ్డి, నెరుకూరు కోటేశ్వరరావు, జేసేరు మధుసూదనరావు (సభ్యులు).

సుఖాంత చలన చిత్రము

దగ్గు నివారించబడును

నా దగ్గు జలుబు జేసింద ఎక్కువైంది నేను సరియైన మందు వేసాను. గొంతు మరియు గుండె బిళ్లలైక పెప్సీ సిరప్ కోసం సరాసరి నా సుందుల వ్యాపారి వద్దకు వెళ్లితిని. ఈ దుర్గుణపు పెప్సీ బిళ్లలను తప్పు లేదుండుటంతగా, నా బాధ మాయమైంది.

అందరి శ్రేయోభిలాషి అవిరుడు క్రిములను నిర్మూలించునవి. ఇప్పుడు నేను గొంతు సరియు గుండె బిళ్లలైక పెప్సీను ఎల్లప్పుడూ దగ్గి యుంచుకొంటున్నాను.

పెప్సీ

గొంతు మరియు గుండె బిళ్లలు దగ్గులు, రొమ్ము పడిశెములు, గొంతు నొప్పులు, జలుబులకు. మందుల వ్యాపారులందరి వద్దను దొరకును.

సి. ఇ. ఫుల్‌టోర్ (ఇండియా) ప్రైవేట్ లి.,

సోల్ ఏజంట్లు : బాదా & కంపెనీ, 86, సైనప్పనాయకి వీధి, మద్రాసు-3.

భూమికి 3 లక్షల మైళ్లలో సోవియట్ రాకెట్

భూమ్యాకర్షణ శక్తికి వేగం తగ్గుతున్నట్లు టాస్ వెల్లడి

మాస్కో, ఫిబ్రవరి 14 : శుక్రవారినికి గా ప్రయాణం సాగిస్తున్న సోవియట్ అంతరిక్ష నౌక నిన్న మధ్యాహ్నం 12 గంటలప్పుడు (మాస్కో కాలమానం) భూమి నుంచి దాదాపు 488,900 మీటర్ల (సుమారు 293,840 మైళ్లు) దూరంలో ఉన్నట్లు సోవియట్ వార్తా సంస్థ టాస్ గా త్రి ప్రకటించింది. ఈ అంతర గ్రహ పరిశోధక కేంద్రం అంతకంతకు పయనిస్తున్న కొద్దీ భూమి యొక్క ఆకర్షణ శక్తిమూలంగా దాని వేగం తగ్గిపోతున్నట్లు టాస్ వెల్లడించింది.

నిన్న మధ్యాహ్నం 12 గంటలప్పుడు యీ సోవియట్ రాకెట్ సెకండుకు 4050 మీటర్ల (సుమారు 13 వేల అడుగుల) వేగంతో ప్రయాణంచేస్తున్నదని యీ వార్తాసంస్థ పేర్కొన్నది.

కొద్దిరోజుల్లో యీ అంతరగ్రహ రాకెట్ భూమ్యాకర్షణ శక్తికి హద్దులను విడిచిపెట్టి సెకండుకు సుమారు 4 కిలోమీటర్ల (2 మైళ్ళు) వేగంతో ప్రయాణం చేస్తుందని టాస్ తెలిపింది.

ఈ అంతరగ్రహ పరిశోధక కేంద్రంలో అమర్చిన యంత్రాలు, కాస్మిక్ కిరణాలను, అయస్కాంత ప్రాంతాలకు గ్రహాలకు ఖగోళ వివిధ వస్తువులకు సంబంధించిన ఉల్కలకు సంబంధించిన అణువులతో జరిగే సంఘర్షణలను సమాదు చేయటానికి ఉద్దేశింపబడినట్లు టాస్ తెలియజేసింది.

ఈ యంత్రాలు పనిచేయటానికి తగిన పరిస్థితులను కల్పించటానికి వీలుగా యీ రాకెట్ మీద ఉష్ణోగ్రతను నిర్ణీత పరిమితులలో క్రమబద్ధం చేయటానికి అవకాశం ఉంది.

రేడియో సాంకేతిక వ్యవస్థ నౌకదానిని గూడా యిందులో అమర్చారు.

ఈ రాకెట్ గమనానికి సంబంధించిన తదుపరి వివరాలను, కొలతల వివరాలను వారానికొక సారి ప్రకటించటం జరుగుతుందని టాస్ తెలిపింది.

ఆత్మకూరు తాలూకాకు నీటివనరులు

ఇరిగేషన్ సభలో పబ్లిక్ పర్యటనమంత్రి శ్రీ ఆలూరి హామీ

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, ఫిబ్రవరి 14 : మంత్రులు ఆత్మకూరు రానానే క్రీయుతులు జి. సి. కొండయ్య పంచాయితీ సమితి అధ్యక్షుడు (శ్రీ జి. తిరుపతి నాయుడు, టి. బాలకృష్ణ (ఆర్.డి.ఓ.) ఆర్. కృష్ణమూర్తి, కె. నారాయణరావు (తాసిల్దారు) స్వాగతం చెప్పారు.

మధ్యాహ్నం జరిగిన ఇరిగేషన్ సభకు మంత్రులు హాజరయ్యారు. ఈ సభకు శ్రీ జి. సి. కొండయ్య అధ్యక్షత వహించారు. తాలూకాలో మైనరు ఇరిగేషను పనులను, సోమశిల ప్రాజెక్టును కోరుతూ 'రైతులు' పెక్కు అర్జీలు మంత్రులకు సమర్పించారు. శ్రీ కొండయ్య ఈ సభలో ప్రసంగిస్తూ తాలూకా నీటి పారుదల అవసరాలను వివరించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి (ఎం. ఎల్. సి) దర్యాప్తు జరిగిన ఇరిగేషన్ పథకాలు, ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను వివరించారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఆలూరి సత్యనారాయణరావు ఈ సభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తులన్నీ పరిశీలించగలనని వాగ్దానం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఈ సభలో ఉపన్యసిస్తూ అందుబాటులో ఉన్న బంజర్లను పేదలకు కేటాయించాలని జిల్లా అధికారులకు ఉత్తరువులు పంపామన్నారు. సాధ్యమైనంత త్వరగా ఈ ఉత్తరువును అధికారులు అమలు జరిపితే హర్షించగల మన్నారు.

ఇక్కడ మంత్రులతో పెద్ద వూరేగింపు జరిగింది. రాత్రికి బహిరంగసభ కూడా జరిగింది.

యు.పి. ముఖ్యమంత్రి గుప్తా పైరిట్

అలహాబాదు హైకోర్టు తీర్పు నిలిపివేత

అలహాబాదు, ఫిబ్రవరి 14 : శ్రీ సి. బి. గుప్తాను ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించటం, శాసన పరిషత్తుకు ఎన్నుకోవటం, బలవత్తరమైన రాజకీయ కారణాల చేత శేషగిరి శక్తి సామర్థ్యాలను పరిగణించి కాదని ఆరోపిస్తూ, కోశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ హరిహరణ్ వర్మ దాఖలు చేసిన రిట్ దరఖాస్తును అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది.

శ్రీ గుప్తా ముఖ్యమంత్రి పదవికి ఎన్నుకోబడినపుడు, వారు శాసన పరిషత్తు సభ్యులు కారని శ్రీ వర్మ పిల్లడి చేశారు. ఈ వర్మ చట్టానికి విరుద్ధమైన కారణం చేత చెల్లనేరదని వారు కోర్టును అభ్యర్థించారు.

న్యాయమూర్తి తీర్పునిస్తూ శ్రీగుప్తాను ముఖ్య మంత్రిగా నియమించటంలో రాజ్యాంగ శాసనాలను అతిక్రమించటం ఏమీ జరగలేదని తెలియజేశారు.

"రాష్ట్రంలో శాంతికి తోడ్పడాలి"

పంజాబు ప్రజలకు గవర్నర్ విజ్ఞప్తి

చండీఘర్, ఫిబ్రవరి 14: ఏవిధమైన ఒత్తిడి వల్ల గాకుండా, రాజ్యాంగయుతంగా తరతమ భేదాలనువదలి రాష్ట్రంలో శాంతిని నెలకొల్పమని పంజాబు గవర్నరు శ్రీ ఎస్. పి. గాడ్గిల్ పంజాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పంజాబు ఉభయ సభల బడ్జెట్ సంయుక్త సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ, పంజాబీసుబా కొరకు అకాలీలు ఆందోళన ఆవేశపడుమూలంగా రాష్ట్రంలో ప్రతివారికి ఉపశమనం కలిగిందన్నారు.

శ్రీ గాడ్గిల్ తమ ప్రసంగంలో ముఖ్యమంత్రిని అభినందిస్తూ, ఆయన తన ఏకైక లక్ష్యంతో రాష్ట్రంలో శాంతిని నెలకొల్పగలిగారని, ఏ విధమైన పగకు, విరోధాలకు తావివ్వలేదని అన్నారు.

వేలంపద్ధతిన మిర్చి విక్రయం

గుంటూరు జిల్లాలో తిరిగి ప్రారంభం: ప్రభుత్వం తాత్కాలికి ఉత్తరువు రద్దు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, ఫిబ్రవరి 13 : మార్కెట్ దొడ్లలోనే మిర్చి కొనుగోలు, అమ్మకాలు తాత్కాలికంగా నిలుపు చేస్తూ, ఇదివరలో జారీచేసిన ఉత్తరువులను రాష్ట్రప్రభుత్వం రద్దుచేస్తూ, ఇకనుంచి మార్కెట్ దొడ్లలోనే ఈ వ్యాపారం వేలం పాటల పద్ధతిని జరగాలని 31—1—61 వ తేదీన ఉత్తరువులు జారీ చేసింది.

ఈనెల 10 వ తేదీనుంచి మార్కెట్ దొడ్లలో మిర్చి కొనుగోలు, అమ్మకాలు ప్రారంభమైనాయి కూడా.

ప్రభుత్వం ఉత్తరువు దృష్ట్యా మార్కెట్ దొడ్లలోనే వ్యాపారులు మిర్చి కొనుగోలు చేయాలని, రైతులందరూ తమ పంటలను మార్కెట్ దొడ్లలోనే అమ్ముకొని నష్టపరిహారాలు పొందాలని గుంటూరు మార్కెట్ కమిటీ తరఫున, దాని అధ్యక్షులు, జిల్లా కలక్టరు శ్రీ జి. వి. యస్. మణి కరపత్రాల ద్వారా రైతులకు విజ్ఞప్తి చేశారు.

రైతుల అభ్యర్థనలు

గుంటూరుజిల్లా మిర్చి ఉత్పత్తిదారుల సమావేశం శ్రీ తమ్మా రంగారెడ్డి అధ్యక్షతను జరిగినప్పుడు రైతుల కోర్కెకు అనుగుణంగా మార్కెట్ దొడ్లలో వేలంపాట పద్ధతిని ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు.

కేంద్ర గిడ్డంగుల కార్పొరేషన్ వారికి హామీగా వుంచిన సరుకుని, దొడ్లలో విక్రయించిన తర్వాత మాత్రమే కార్పొరేషన్ రావలసిన బాకీని రైతు చెల్లించే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని, మార్కెట్ కమిటీని కోరారు.

మిర్చి పంటకు కావలసిన ఎరువులను, తెగుళ్ల మందులను సకాలంలో సరైన ధరకు అందజేయాలని, ప్రత్యేకమైన అప్పుల సౌకర్యం చేయాలని కూడా కోరారు.

ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘ నాయకులు శ్రీ మూడు నారాయణస్వామి, పల్లపట్టి, తాబూకా భూమి తనఖా బ్యాంకి అధ్యక్షులు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి గుంటూరు తాబూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శ్యామల గోపాలరెడ్డి కార్యదర్శి శ్రీ చిమటా నారాయణ, శ్రీ గుంటుపల్లి వెంకటేశ్వరరావు ప్రభృతులు పాల్గొన్నారు.

లోక్ సభకు కొత్త సభ్యుల పరిచయం

నూతన సంప్రదాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: పార్లమెంటు సంయుక్త బడ్జెట్ సమావేశానికి రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడు ప్రారంభోత్సవం జరిపిన పిమ్మట ఉభయ సభలు వేరు వేరుగా సమావేశమై అ తరువాత కొంత సేపటికి వాయిదా పడ్డాయి.

రేబెరిల్లీ నియోజకవర్గంనుంచి కే॥ శే॥ ఫిరోజ్ గాంధీస్థానానికి లోక్ సభకు ఎన్నిక అయిన శ్రీ రాజేంద్రప్రదాస్ సింగ్ (కాం) మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నిక అయిన శ్రీ ప్రతాప్ చంద్రసేథీ (కాం) ఆయా సభలలో ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ ఆర్. పి. సింగ్ ప్రమాణం స్వీకరించేముందు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా, ఆయనను లోక్ సభకు పరిచయం చేశారు. కొత్త సభ్యులను సభకు పరిచయం చేయటం అవసరమని సభాపతి క్రిందటి సమావేశంలో చేసిన సిఫార్సు ననుసరించి ఈ నూతన సంప్రదాయాన్ని ప్రవేశపెట్టటం జరిగింది.

కాకినాడ ఇంజనీరింగ్ విద్యార్థుల సమ్మె

కాకినాడ, ఫిబ్రవరి 11 : నిన్నటిదినం స్థానిక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు సానుభూతి సూచకంగా తరగతులకు హాజరు కాలేదు. సమ్మె వాతావరణంగాను, విజయవంతంగాను జరిగింది. సమ్మె అనంతరం సాయంకాలం సమావేశమై అనంతపురం విద్యార్థులపై అనంతపురం ప్రిన్సిపాల్ తీసుకున్న చర్యకు నిరసన తెల్పుతూ తీర్మానించారు. తీర్మానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగార్లకు పంపారు. (స్వ. వి.)

యు.పి.లో నిరుటి వరదల వల్ల 313 మంది మృతి

లక్నో, ఫిబ్రవరి 14 : 1960 లో వచ్చిన వరదలవల్ల ఉత్తరప్రదేశ్ లో 27 వేల 8 వందల గ్రామాలు మునిగిపోయాయనీ 313 మంది చనిపోయారని ఉత్తరప్రదేశ్ గృహనిర్మాణశాఖా మంత్రి శ్రీ బుకపట్టసింగ్ నేడు శాసన సభలో తెల్పడింది.

కృష్ణా గోదావరి జిలాలు: మైసూరు వైఖరిలో మార్పు

51 ఒప్పందం ప్రకారం ఆంధ్ర ప్రాజక్టులకు యథావిధిగా కొనసాగేందుకు వీలు

మిగులు జలాలుంటే ఇవ్వడానికి ఆంధ్ర సమ్మతి

'ఆంధ్ర పత్రిక' ప్రతినిధి

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : కృష్ణా, గోదావరి నదీ జలాల పంపకాన్నిగూర్చి మైసూరు ప్రభుత్వం వైఖరిలో కొంత మార్పు వున్నట్లు కేంద్ర ప్రభుత్వ అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది.

1951 ఒప్పందాన్ని అనుసరించి ఆంధ్రకు కేటాయించబడిన నీటిలో నాగార్జునసాగర్ రెండవదశ శ్రీశైలం, పోచంపాడు మున్నగు ప్రాజక్టుల నిర్మాణానికి ఎటి అంతరాయం వుండరాదు. కృష్ణానదీజలాలు వ్యవసాయానికివినియోగించుకోవాలి గాని, విద్యుత్ వుత్పత్తి అయ్యాక మహారాష్ట్ర ప్రభుత్వము గాని, మరి రాష్ట్రప్రభుత్వము గాని సముద్రపాలు చేయటాన్ని ఆపాలి. 1951 ఒప్పందము ప్రకారము ఆంధ్రలో ప్రధానమైన ప్రాజక్టుల నిర్మాణము అయ్యాకే మైసూరు మహారాష్ట్రములు తెలుపుతున్న ప్రకారము కృష్ణా, గోదావరి నదీజలాల మిగులు వుంటే వాటిని ఆయా ప్రభుత్వాల కోరిక మేరకు కేటాయించడానికి ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికి అభ్యంతరము లేదు. అయితే ఈ నీరు వినియోగించుకోడానికి అయ్యే ప్రాజక్టుల ఖర్చు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు కేంద్ర మంత్రులు ఇక్కడికి వచ్చినప్పుడు తెలిపినట్లు అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతినిధులు తెలిపిన అభిప్రాయాన్ని కేంద్ర మంత్రులు మైసూరుకు తెలుపగా వారు కొంత సుముఖ భావాన్ని తెలిపినట్లు కేంద్ర మంత్రుల సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని వ్రాత పూర్వకముగా తెలుసుకోవాలని కేంద్రప్రభుత్వము యత్నిస్తోంది. ఈ లోపల కేంద్ర న్యాయశాఖ 1951 ఒప్పందాన్ని గూర్చి తెలిపిన అభిప్రాయాలను రాష్ట్రప్రభుత్వాలవారు అడిగి వున్నారు. ఆ ప్రతి రాబడితోటే ఆ ఒప్పందము ఏ విధముగా న్యాయము, సమంజసము అయినదీ ప్రభుత్వ కేంద్రానికి తెలుపగలరు.

మహారాష్ట్ర ప్రభుత్వము గూడా తమ హక్కులను మించి చేసిన కోర్కెలను తగ్గించుకోక తప్పదని కేంద్ర ప్రభుత్వమువారు కూడా అభిప్రాయ పడుతున్నారట.

ఇక ఒరిస్సా ప్రభుత్వము గోదావరి ఉప నదులపై కొన్ని జల విద్యుత్ ప్రాజక్టులను కట్టుకోవడానికి గోదావరిజలాల్లో వాటా కావాలని కోరుతున్నారు. వాగు కేలేవి జల విద్యుత్ ప్రాజక్టులే గనుక వారు ప్రాజక్టులు కట్టాక ఆ నీరుమళ్లీ నదిలోకి వచ్చి పడుతుంది. గనుక ఆంధ్రకు వచ్చిన వాటాలో కొంత సర్దుబాటు చేసుకోవడానికి ఆంధ్రప్రభుత్వము సిద్ధముగానే వున్నరంటున్నారు.

అయితే ముందు అంచనాలలో ఒక విధముగా చూపి తరువాత మహారాష్ట్ర కోయనాలోవలె పథకాన్ని మార్చి ప్రమాదాలను గూడా ఒక కంటితో కనిపెట్టి వుండాలని కొందరు సూచిస్తున్నారు. అదేవిధముగా మైసూరు రాష్ట్ర వైఖరి విషయంలో గూడా జాగ్రతగా వుండాలని ఆంధ్ర ప్రజానీకము కోరుతోంది.

1951 ఒప్పందంలో కేటాయించబడిన ప్రకారము రామపాదసాగరం ప్రాజక్టు కట్టుకోవడానికిగూడా నీరు సరిపోతుందని ఇంజనీర్లు చెపుతున్నారు.

గోదావరిపై పోచంపాడు ప్రాజక్టునకు తూ బేసవిలో రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చేత, శ్రీశైలం ప్రాజక్టుకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూచేత శంకుస్థాపన చేయించాలని రాష్ట్రప్రభుత్వము వారు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇదిగాక ధవళేశ్వరంవద్ద గోదావరి ఆనకట్ట తలుపులు అరు అడుగులు పరకు పెంచే విషయము ఇంకా నలుగుతూనే వున్నది. ఈనెల 15వ తేదీన పూనా కేంద్ర పరిశోధనకు చెందిన ఉద్యోగులు గోదావరి ఆనకట్ట ఎగువను నదీగర్భము ఆనకట్ట సరిగా వున్నదేమో పరిశీలించడానికి వస్తున్నారు. వారు కేలేవి జల విద్యుత్ ప్రాజక్టులే గనుక వారు ప్రాజక్టులు కట్టాక ఆ నీరుమళ్లీ నదిలోకి వచ్చి పడుతుంది. గనుక ఆంధ్రకు వచ్చిన వాటాలో కొంత సర్దుబాటు చేసుకోవడానికి ఆంధ్రప్రభుత్వము సిద్ధముగానే వున్నరంటున్నారు.

అయితే ముందు అంచనాలలో ఒక విధముగా చూపి తరువాత మహారాష్ట్ర కోయనాలోవలె పథకాన్ని మార్చి ప్రమాదాలను గూడా ఒక కంటితో కనిపెట్టి వుండాలని కొందరు సూచిస్తున్నారు. అదేవిధముగా మైసూరు రాష్ట్ర వైఖరి విషయంలో గూడా జాగ్రతగా వుండాలని ఆంధ్ర ప్రజానీకము కోరుతోంది.

1951 ఒప్పందంలో కేటాయించబడిన ప్రకారము రామపాదసాగరం ప్రాజక్టు కట్టుకోవడానికిగూడా నీరు సరిపోతుందని ఇంజనీర్లు చెపుతున్నారు.

గోదావరిపై పోచంపాడు ప్రాజక్టునకు ఈ బేసవిలో రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ చేత, శ్రీశైలం ప్రాజక్టుకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూచేత శంకుస్థాపన చేయించాలని రాష్ట్రప్రభుత్వము వారు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇదిగాక ధవళేశ్వరంవద్ద గోదావరి ఆనకట్ట తలుపులు ఆరు అడుగులు పరకు పెంచే విషయము ఇంకా నలుగుతూనే వున్నది. ఈనెల 15వ తేదీన పూనా కేంద్ర పరిశోధనకు చెందిన ఉద్యోగులు గోదావరి ఆనకట్ట ఎగువను నదీగర్భము ఆనకట్ట సరిగా వున్నదేమో పరిశీలించడానికి వస్తున్నారు.

గోదావరి ఆనకట్ట పొడవు 18 వేల అడుగులు వున్నది. రోజుకు వంద అడుగుల చొప్పున దాదాపు నాలుగునూరు రోజుల్లో పూనా పరిశోధనశాఖ సిఫారసు పనిని పూర్తిచేయవచ్చు అప్పుడే ఆరు అడుగుల ఫ్లడ్ గేట్లు ఒకటి ఏర్పాటుచేసి గోదావరి నీటిసారాదల శాఖ వారు పరిశీలన చేస్తున్నారు. 6 అడుగుల ఎత్తుతలుపులు ఇప్పటి ఆనకట్టకు ఎగువను అమరుస్తే 280 లక్షలతో పని పూర్తి చేయవచ్చునని సలహాదారు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ గారి అభిప్రాయము.

గోదావరిపై పడి పోతున్న కోట్లు అయినా కాలేజ కట్టాలనే అభిప్రాయం కలవారుకూడా కొందరున్నారు.

బందరు పురపాలక సంఘం ఇటీవల శ్రీ నవ్వాల వేణుగోపాలరావు అధ్యక్షతన సమావేశమై బీహారు ముఖ్యమంత్రి శ్రీ కృష్ణ సిన్హా అకాల మరణానికి సానుభూతి తెలుపుతూ తీర్మానించి సమావేశాలను వాయిదా వేశారు.

గృహ విద్యలు అవసరం

తిరుపతి మహిళా కళాశాలలో విద్యామంత్రి ప్రసంగం

తిరుపతి, ఫిబ్రవరి 14 : కళాశాల చదువులు ఇష్టంలేని విద్యార్థులకు సాంకేతిక విద్యాసంస్థలు పుష్కళ విద్యార్థినులకు కూడా సున్నితమైన సాంకేతికవిద్యలు నేర్పేందుకు సాంకేతిక విద్యా సంస్థలు అవసరమని ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి శ్రీ యన్. టి. పి. పట్టాభి రామారావు ఇక్కడ పద్మావతీ స్త్రీల కళాశాల వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు. కేవలం శాస్త్రము, కళలు మాత్రము నేర్పితే చాలదని, గృహవిద్యలు కూడా నేర్పాలనీ అన్నారు.

ఈ ఉత్సవం మొన్న కళాశాల ఆవరణలో జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహకులు శ్రీ పి. అన్నారావు మంత్రికి స్వాగతం చెప్పారు. కళాశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి రాజేశ్వరీమూర్తి వార్షిక నివేదిక సమర్పించారు.

మంత్రి పట్టాభి రామారావు తమ ప్రసంగంలో స్త్రీలకు విద్య నేర్పించకపోతే మనం అభివృద్ధి సాధించగలిగే వాళ్ళంగామనీ, అందువల్ల స్త్రీలకు విద్య నేర్పించాల్సిన అవసరం ఎంతో వుందనీ అన్నారు.

స్త్రీలకు విద్య వుంటే దాన్ని వారు తమ తీరుబాటు సమయంలో తమ కుటుంబంలోను, జీవిత విధానంలోను, విజ్ఞానంలోను, జీవిత విజ్ఞానంలోను కొంత ఉత్సాహాన్ని కల్గిస్తారని, పురుషులతో అలాకాక విద్య వారిలోనే నిలచిపోతుందని కూడా అన్నారు.

ప్రభుత్వం ఒక్కటే కృషి చేయలేదు కనుక, ప్రజల కృషివల్ల కూడా స్త్రీవిద్యాభివృద్ధి జరగాల్సివుందని, స్త్రీలకు స్కూలు ఫైనల్ తరువాత (డాఫోడిల్స్ సీనియర్, రేడియో ఇంజనీరింగ్ మున్నగు సున్నితమైన విద్యలు గృహవిద్యలు నేర్పించాలని సూచించారు. 'గృహకార్యక్రమం' దీన్నుమా తరగతి యీ కళాశాల వుందనీ, దానికిబదులు దేవస్థానం వారు త్వరలోనే ఆ కార్యక్రమంగూర్చి ఒక కళాశాల తెరుస్తారని ఆశిస్తున్నామన్నారు.

శ్రీమతి బి. పద్మావర్ధని వందన సమర్పణానంతరం శ్రీ పశుపతి దర్శకత్వంక్రింద సైన్సానిక ప్రదర్శనలతో సభ ముగిసింది.

బర్మాలో పోలీస్ స్టేషన్‌పై దాడి

కరెన్ తిరుగుబాటుదార్ల చే 11 మంది వధ

రంగూన్, ఫిబ్రవరి 14 : అగ్నేయ బర్మాలో క్రిందటి శనివారం ఒక పోలీసు స్టేషన్‌పై దాడిజరిగిన సందర్భంలో 11 మంది వధించబడ్డారు. ఒక పోలీసు కానిస్టేబులు తీరికి పలాయనం చేశాడని, తెలుస్తోంది. 200 మంది తిరుగుబాటుదారులు హఠాత్తుగా బర్మాకు కరెన్ రాష్ట్రానికి మధ్య సరిహద్దులో వున్న కోక్రాగ్రామంలోని పోలీసు స్టేషను పైకి దాడిచేశారు.

అయిదుగురు పోలీసులు తమ కుటుంబంలోని అయిదుగురితో పాటు వధించబడ్డారు. ఈ తిరుగుబాటుదారులు పారిపోయేముందు పోలీసుస్టేషన్‌కి నిప్పు అంటించి వెళ్ళారు.

ఈ తిరుగుబాటుదారులు 'కరెన్ రక్షణ జాతీయ సంఘానికి' చెందినవారని, స్వతంత్ర కరెన్ రాష్ట్రం కొరకు బర్మా ప్రభుత్వంతో ఉమ్మడిగా పోట్లాడుతున్నారని తెలుస్తోంది.

మదరాసు రేసులు 1960-61

(S.I.T.C. రేసింగు డూప్పు (కూపరం)

శనివారం — 18-2-1961

ది సౌత్ ఇండియా సెయింట్ లెగర్

ఆదివారం — 26-2-1961

ది మద్రాసు ఎన్ఫీల్డ్

ది క్వీన్ ఎలిజబెత్

కమెడోరేషన్ కప్

KALPANA-TE.

భాస్ జనతా

కిరోసిన్ కుక్కర్

వంట బాగా

తేలికగా చేసుకోండి

ది ఓరియంటల్ మెటల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

77, బి బజార్ స్ట్రీట్, కలకత్తా-12.

KALPANA-TE.

"ప్రోటెక్స్ అంటేనే నాకిష్టం. ఎందుకంటే, అది చాలా చవక; మా ఇంటిలో అందరికీ పనికి వస్తుంది."

"నా సున్నిత చర్మాన్ని ప్రోటెక్స్ కాపాడుతుంది కనుక, అమ్మ దానినే తెమ్మంటుంది."

"రోజంతా హాయి కలిగిస్తుంది కనుక ప్రోటెక్స్ అంటే నాకిష్టం."

PROTEX All Purpose TOILET POWDER

తక్కువ సువాసన, సర్వప్రయోజకరమైన మేలు రకం టాల్క్ కంటి ప్రోటెక్స్. స్నానం తరువాత, ఎండ రోజులలోను కుటుంబంలో ప్రతి వారు దానికి అదర్శ ప్రాయమైనది. అతి తక్కువ, తరక రరకు పెద్ద డబ్బా నిండా వచ్చే ప్రోటెక్స్ కొనుక్కోండి.

ప్రోటెక్స్ అన్నింటికీ పనికివచ్చే టాయిలెట్ పౌడర్

PTP. G. 4 TE.



"ఆహార పరిస్థితి సంతృప్తికరం"

కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి వెల్లడి

భోపాల్, ఫిబ్రవరి 13 : దేశంలో మొత్తంమీద ఆహార పరిస్థితి "సంతృప్తికరంగా" వుందని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ నేడిక్కడ అన్నారు.

ఆహారోత్పత్తి 1958—59 లో వున్న 7 కోట్ల 50 లక్షల టన్నులకన్న ఈ ఏడు ఎక్కువ వుంటుందని తెలిపారు.

శ్రీ థామస్ ఒక ఇష్టాగోష్ఠిలో మాట్లాడుతూ ఈ సంవత్సరం బియ్యం ఉత్పత్తి క్రిందటి ఏడు వున్న 2 కోట్ల 90 లక్షల 60 వేల టన్నులకన్నా, 20 లక్షల 50 వేల టన్నుల ఎక్కువ వుంటుందన్నారు.

ఆహార ధాన్యాలను 50 లక్షల టన్నుల వరకు పెంచాలనుకున్నామనీ, కాని ఆ అంచనాను చేరుకోలేకపోయినప్పటికీ, మునుపటి ఉత్పత్తికన్న ప్రస్తుతపు ఉత్పత్తి చాలా ఎక్కువని శ్రీ థామస్ తెలిపారు.

గాంధీ సాహిత్య ప్రచురణలు: విద్యామంత్రి ఆవిష్కరణ

కాకినాడ, ఫిబ్రవరి 13 : గాంధి సాహిత్య ప్రచురణలకు ఇక్కడ ఆవిష్కరణ మహోత్సవం జరిగింది. విద్యామంత్రి శ్రీ యన్. టి. పి. పట్టాభిరామారావు వీ

గంటల పంచాంగం

శార్వరినామ సం॥ ఫాల్గుణ శు॥ పాడ్యమి
1961 సం॥ ఫిబ్రవరి 16 గురువారం

గు॥ పాడ్యమి ప. 10-16 శతభిషం పా. 4-47 వర్జ్యం రా.10-36ల 12-8 కు.
శు॥ విదియ ఫిబ్రవరి 17 శుక్రవారం
శు॥ విదియ ఉ. 7-13 తదియ తె. 4-40
పూర్వాభాద్ర ప. 2-36 వర్జ్యం రా. 11-53 ల 1-8 కు.

ఆంధ్రపత్రిక

ఒకరోజేయని యొనరించిన
కళకళ యత్రియము తన మనంబున కగుదా
పొరుగుల పని పేయుటనికి
కళాయుగము కరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శార్వరినామ సంవత్సర ఫాల్గుణ శుక్ల పాడ్యమి
గురువారం

చైనా మొండిపట్టు

ప్రధాని నెహ్రూ ఈ మధ్య పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చైనా భారత దేశాల సరిహద్దు వివాదం ప్రస్తక్తి తెచ్చి, పెకింగ్ ప్రభుత్వంతో ఈ విషయమై ఇక మీద ముఖాముఖి సంప్రతింపులకు అవకాశమే వున్నట్లు కనిపించడం లేదని స్పష్టపరిచారు. ఢిల్లీ పెకింగ్ ప్రభుత్వాల అధికార బృందాలు మొదట భారత రాజధానిలోను, తర్వాత చైనా రాజధానిలోను, కడపటి సారిగా బర్మా రాజధానిలోను సాగించిన చర్చల ధోరణిపై మొన్న ప్రధాని నెహ్రూ పార్లమెంటుకు సమర్పించిన అధికార నివేదికాంశాలనుబట్టిచూసినా, చైనాభారత ప్రధాన మంత్రుల సమావేశానికే కాకుండా ఈ వివాదం పరిపరిష్కారానికేఅసలుఅవకాశం వున్నట్లు ఎక్కడా కనిపించడం లేదు. చైనా ప్రదర్శిస్తున్న మొండి ధోరణే ఇందుకు ప్రధానమైన కారణమని పేరుగా చెప్పవలసిన అగత్యం లేదు. దురాక్రమణ సాగించి, వివాదాన్ని తెచ్చిపెట్టి ఇతరులను రెచ్చగొట్టే వరకే చైనా తన కర్తవ్యంగా భావిస్తున్నదిగాని, వివాదాన్ని పరిష్కరించాలనే ఆసక్తిని ఎంత మాత్రం కనబరచడం లేదని అధికార బృందాలచర్చలవైఖరి స్పష్టపరుస్తున్నది. తన దృక్పథానికి, వాదనలకు ఎదటిపక్షం అంగీకరిస్తేనే సమస్యకు పరిష్కారమనే పద్ధతిలో చైనా ఈ చర్చల్లో ప్రవర్తించింది. చైనా "మూడు కాళ్ళ కుందేలు" వాదాన్ని అంగీకరించామంటే సువిశాలమైన భారత భూభాగాన్ని వారికి ధారాదత్తం చేయడమే నన్న మాట. పశ్చిమ దిశన లడక్ మొదలు తూర్పున అస్సాం కొండ ప్రాంతాల వరకూ వున్న రెండున్నర వేల మైళ్ల నిడివిగల సరిహద్దున దాదాపు 12 వేల చదరపుమైళ్ల భూభాగంపై దురాక్రమణ సాగించి తిష్ఠవేసిన చైనా మొండిగా వాదిస్తే భారత దేశం లొంగిరాక ఏమి చేస్తుందన్న కపటధోరణిని ప్రదర్శిస్తున్నది. కొంత భూభాగం ఏదో విధంగా తమకు భుక్తమైందికాబట్టి, తూర్పు పశ్చిమ మధ్య ప్రాంత సరిహద్దులలో దాదాపు మరొక నలభైవేల చదరపు మైళ్లు తమకు చెందవలసియున్నదని పెకింగ్ అధికార బృందం వాదన సాగించింది. ఈ దురాశే జమ్మూ కాశ్మీర్‌పై భారతఆధిపత్యాన్ని గుర్తించేది లేదని, సిక్కిం భూటాన్‌లతో భారత ఒప్పందాలను ఆమోదించేది లేదని చైనా వాదించడంలో ఉద్దేశం. చైనా అధికారులు మొండిగా వాదనలైతే చేశారేగాని, తమ వాదనలను బలపరిచే దృష్టాంతాలను వేటినీ చూపలేకపోయినట్లు కూడా ఈ నివేదిక విశదీకరిస్తున్నది. భారతప్రభుత్వ అధికారవర్గం చైనా వాదనలను ఖండించి, ఉభయదేశాల మధ్య సంప్రదాయ సిద్ధంగా వున్నదే. ఖచితమైన సరిహద్దని నిర్ధారణ చేయడంలో అనేక ప్రాచీన పత్రాలను సైతం (వీటిలోకొన్ని పదివందల సంవత్సరాల నాటివి) చూపించగలిగింది. లడక్‌లో అక్సాయచిన్ ప్రాంతంలో జరిగింది ఘర్షు దురాక్రమణేనని నిరూపించగలిగింది. అయితే చైనా మూర్ఖత్వం ముందు ఈ కృషి నిష్ప్రయోజనంగా పరిణమించింది.

నిరూపణలు, నిర్ధారణలు సజావుగా ప్రవర్తించే, సమంజసవైఖరిని అవలంబించే వారి విషయంలో పనిచేస్తాయిగాని చైనా లాంటి మొండిదేశం ముందు పనిచేయక పోవడంలో ఆశ్చర్యం లేదు.

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మొన్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను ప్రారంభిస్తూ చైనా ప్రదర్శిస్తున్న ఈ మొండి వైఖరి ప్రస్తక్తితెచ్చారు. సరిహద్దు వివాదం విషయంలో పెకింగ్ తన నిర్ణయాలను మన మీద ప్రయోగించి లొంగదీయాలని ప్రయత్నిస్తున్నదనీ అందుకు భారతప్రభుత్వం ఎంత మాత్రం అంగీకరించదని స్పష్టపరిచారు. వారి ఏకపక్ష నిర్ణయాలను తిరస్కరించడం మన విధి. అయితేఅంతటితో సమస్య పరిష్కారమై పోతుందా అన్న దేసందేహం. ఇటీవల కొత్త దురాక్రమణ చర్యలు ఏవీ లేకపోయినప్పటికీ ఇదివరకే అక్రమాక్రమణకు గురి అయిన భారత భూభాగాల మాటఏమిటి? మన భూభాగాలను మనం రాబట్టుకోడానికి ఆలోచిస్తున్న మార్గ మేమిటి? అనేక నెలల పర్యంతం పార్లమెంటులో చర్చలు జరిపినా, సభావేదికలపై దీర్ఘ ప్రసంగాలు చేసినా ఈప్రశ్నకు సమాధానం దొరకడం లేదు.

అధికార బృందాల నివేదికను పరిశీలించినపిమ్మట, నిర్దుష్టమైన నిర్ణయాలతో కూడిన విధానాన్ని అనుసరించవలసిన సమయం అసన్నమైందనే స్పష్టపడుతున్నది. ప్రభుత్వం ఇందుకు ఎంతవరకు సిద్ధపడివున్నదో ప్రధాని ఇకనైనా తేల్చిచెబితే భారతజాతి సంతోషిస్తుంది.

ఆదర్శగ్రామంగా కారంచేడు అభివృద్ధి

వేటపాలెం, ఫిబ్రవరి 10 : 1960—61 లో వేటపాలెం పంచాయతి సమితి బ్లాకులోని 20 గ్రామాలలోను ఉత్తమగ్రామం కారంచేడుగాను, ఆ ప్రాంతంలో పనిచేస్తున్న శ్రీ బి. వేంకటేశ్వర్లును ఉత్తమ గ్రామసేవకుడుగాను ఎన్నికచేశారు. కారంచేడు గ్రామం రోడ్లు, వంతెనలు, పక్కా సిమెంటు మురికి కాల్వలు, ప్రవేటు లెట్రిన్లు, మంచినీటి చెర్యుచుట్టు శాశ్వతమైన యినుప కంచె, మెట్లు, నిర్మించుకొనుటలోను, పొర్కులు వేసుకొనుటలోను, పొదుపు ఉద్యమానికి ఎక్కువ మొత్తాలు ఇవ్వడం వగైరా అభివృద్ధికార్యక్రమాలలో ముందంజ వేసింది. గ్రామసేవకుడు శ్రీ బి. వెంకటేశ్వర్లు నిరంతరకృషి ఫలితంగా వ్యవసాయం, పశుపోషణ, సహకార రంగాలలో ఎంతో అభివృద్ధి కన్పించినది.

వేటపాలెం పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ రాండా రామస్వామిరెడ్డి, నెలకు వందరూపాయలు, బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ టి. కోటేశ్వరరావు ఏబది రూపాయలు, విస్తరణాధికారులు నెలకు తలా పది రూపాయలు, గ్రామసేవకులు, గ్రామ సేవికలు నెలకు ఐదురూపాయలు చొప్పున పొదుపుచేయుటకు నిశ్చయించుకున్నారు. అలాగే ప్రతి పంచాయతీసభ్యుడు, గ్రామస్థుడు తమశక్తికొలది పొదుపు చేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

రైల్వే బడ్జెట్‌లో 8½ కోట్లు మిగులు

(1 వ పేజీ తరువాయి)

మిగులు తేలగల మొత్తం 14.03 కోట్లు కావచ్చు. బడ్జెట్‌లో 18.43 కోట్లు అంచనా వేశారు.

భారీ పెట్టుబడి పనులకు బడ్జెట్‌లో అందజేసిన దానికంటే 14.37కోట్లు ఎక్కువ ఖర్చు కాగలదని ఇప్పటి అంచనా.

రెండవ ప్రణాళిక తొలివారు మొదటి నాలుగు సంవత్సరాలలో ఐన ఖర్చుకు దీనిని కలుపుకొంటే, ఇంతకు అయి నేండ్లకూ కేటాయించిన మొత్తంఅంతా ఖర్చు అయినట్లు తేలుతుంది.

రెండవ ప్రణాళికా కాలానికి సంబంధించినంతి పరకూ జరూ ఖర్చులు క్షుణ్ణంగా పరిశీలిస్తే పెట్టుబడి 969 కోట్లనుంచి 1559 కోట్లకు పెరిగినట్లు తెలుస్తుంది. రవాణా మొదటి ప్రణాళిక చివరలో జరిగిన దానికంటే సుమారు 50 శాతం హెచ్చింది. సాలీనా మొత్తం రాబడి 816.29 కోట్లనుంచి 458 కోట్లకు పెరిగింది.

ఖర్చు కూడా ఇట్లాగే పెరుగుతూ వచ్చింది. సిబ్బందిపైన తల 1 కి పాలుకు అయ్యే ఖర్చు క్రమంగా హెచ్చుతోంది. ఇందుకు హోదాకు సిబ్బంది జీత భత్యాలు, ఉద్యోగ స్థితికతులు ఆనాటికానాడు మెరుగవుతూ వుండటమే. 1955 - 1956 లో సిబ్బందిపై సాలుకు తలసరి ఖర్చు రూ 1476/-బు వుంటే, 1959-60 లో అది రూ. 1660/- లకు హెచ్చింది. ఈ యేడాది రూ. 1880/- లకు పెరగగల దని అంచనా.

బొగ్గు మొదలైన వాటిపై ఖర్చు కూడా బాగా పెరిగింది. 1958-59 తర్వాత సిబ్బందిపై ఖర్చు సగటున సాలుకు 200 పైచిలుకు శాతం చొప్పున పెరిగితే, బొగ్గు మొదలైనవాటిపై ఖర్చు 350 పైచిలుకు శాతము పెరిగింది. ఈ రెండు దశాబ్దాలలో ప్రయాణీకుల ఛార్జీలు సుమారు 70 శాతమూ, సరుకు రవాణా ఛార్జీలు సుమారు 100 శాతమూ మాత్రమే పెరిగాయి.

ప్రణాళికకు రైల్వేలనుంచి 480 కోట సహాయం

ప్రణాళిక సాధన సంపత్తికి రైల్వేల నుంచి దాదాపు రు. 480 కోట్ల సహాయం అభిస్తుంది.

800 మైళ్ల నిడివి గల కొత్త రైలు మార్గాలను నిర్మించాలనుకున్న లక్ష్యం నెరవేరింది. 800 మైళ్ల పైచిలుకు మార్గాన్ని జంట మార్గంగా రూపొందించటం పూర్తి అయిన తరువాత మరో 500 మైళ్ల మార్గాన్ని గూడా జంట మార్గం చేయటానికి పని ప్రారంభం అవుతుంది.

ఉక్కు కర్మాగారాలకు, బొగ్గు గనులకు అవసరమైన యంత్రాలు తదితర సామానులను రవాణా చేయటానికి వీలుగా కొత్తగా అనేక 'యార్డు' లను ప్రారంభించటం జరిగింది.

దాదాపు 200 మైళ్ల మార్గానికి యీవిధమైన సామాను రవాణా శాలు—యార్డులు—ఏర్పాటైనాయి.

2100 రైలింజన్లు, 8500 రైలుపెట్టెలు

దాదాపు 2100 రైలింజన్లు, 8500 రైలుపెట్టెలు, లక్ష వాగన్లు తయారైనాయి.

విద్యుచ్ఛక్తి సదుపాయం కల్పించటానికి నిర్మయించిన 1400 మైళ్లలోనూ తూర్పు మండలంలో సుమారు 500 మైళ్ల మార్గాలకు యీ సౌకర్యం కల్పించటం రెండవ ప్రణాళిక ఆఖరుకు పూర్తి అవుతుంది. ఈ ప్రాంతంలో బొగ్గు, ఉక్కు పరిశ్రమలు విస్తారంగా ఉన్నాయి.

మద్రాస్—తాంబరం—విల్లుపురం పెక్షనును విద్యుదీకరణం చేసే కార్యక్రమాన్ని యిప్పుడిక త్వరితంగా కొనసాగిస్తారు.

రైల్వేల మూడవ ప్రణాళికకు రు. 1255 కోట్లు తాత్కాలికంగా కేటాయించారు.

రవాణా లక్ష్యాలను పెంచి అదనంగా కొన్ని ప్రాజెక్టులను చేర్చటం వల్ల యీ మొత్తాన్ని హెచ్చించటానికి ప్రణాళికా సంఘం యోచిస్తున్నది.

రవాణాను 5400 కోట్ల టన్నుల మైళ్ల నుంచి 9300 కోట్ల టన్నుల మైళ్లకు పెంచటానికి రైల్వేలు సిద్ధంగా ఉన్నాయని మంత్రి చెప్పారు.

రైల్వేల మూడవ ప్రణాళికను అమలు జరిపినప్పుడు దాదాపు 1700 రైలింజన్లు, 7800 రైలు పెట్టెలు, 110 వేల వాగన్లు లభిస్తాయని ఆశిస్తున్నారు.

సుమారు 1600 మైళ్ల రైలు మార్గాన్ని జంట మార్గంగా చేయాలని సంకల్పించబడ్డది. ఇంకా సామాను రవాణా శాలలను యార్డులు, మరమ్మతు చేయటం, కొత్త క్రాసింగ్ స్టేషన్లు తెరవటం, అదనపు లూపు మార్గాలకు అవకాశం కల్పించటం లాంటి పనులను గూడా రైల్వేశాఖ సంకల్పించింది.

మూడవ ప్రణాళికలో విద్యుదీకరణ చేయాలని ఉద్దేశించిన 1100 మైళ్లలోను రెండవ ప్రణాళిక కాలంలో పూర్తికాకుండా మిగిలిపోయిన పెక్షన్లకు ప్రాధాన్యం లభిస్తుంది.

1160 మైళ్ళ కొత్తమార్గాలు

కొత్త మార్గాలను నిర్మించే విషయంలో ప్రణాళిక సంఘం యింతవరకూ రు. 120 కోట్లు కేటాయించింది. దీనితో రైల్వేల అవసరాలు, పరిశ్రమలు, ఖనిజ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన 1160 మైళ్లకు కొత్త మార్గం వేయటానికి వీలుంటుంది. కొత్త బొగ్గు గనుల అభివృద్ధికి అవకాశం ఉన్న 200 మైళ్లు యిందులో చేరికుంది.

బొగ్గు ధర క్రమంగా పెరుగుతూ వచ్చినందువల్ల రైల్వేల ఇంధనపు ఖర్చులు విస్తారంగా పెరిగిపోయినట్లు రైల్వే మంత్రి పేర్కొన్నారు.

భారత రైల్వేల అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నుంచి యిదివరలో అభించిన 5 కోట్ల డాలర్లు కాకుండా గత జూలైలో మరో 7 కోట్ల డాలర్ల ఋణం లభ్యమైందని ఆయన వెల్లడించారు.

ఇంతేకాకుండా అమెరికాలోని అభివృద్ధి ఋణాల నిధి శాఖకు అధికారులు 5 కోట్ల డాలర్ల ఋణం యివ్వటానికి అంగీకరించారని గూడా ఆయన తెలిపారు.

రైల్వే పరికరాలను తదితర రైల్వే సామగ్రులను క్రమంగా దేశంలోనే తయారు చేస్తుండటాన్ని బట్టి, రైల్వేల ద్వితీయ ప్రణాళికలో విదేశీ ద్రవ్యపు ఖర్చు తగ్గింది. మూడవ ప్రణాళికలో యా వ్యయం రు. 186 కోట్లు మాత్రమే ఉంటుందని ఆశిస్తున్నారు.

ఈ సంవత్సరం రైల్వేలకు సంబంధించిన అనేక కొత్తకొత్త పనిముట్లను తయారు చేయటం ప్రారంభించటం జరిగింది.

చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారంలో యీ ఏడు 164 ఇంజన్లను తయారు చేస్తుందని భావిస్తున్నారు. విద్యుచ్ఛక్తితో నడిచే ఇంజన్లను తయారు చేయటానికి గూడా యీ కర్మాగారం పూనుకున్నది. అలాంటి ఇంజన్లను ఏడాదికి 60 చొప్పున తయారు చేయటానికి అక్కడ సన్నాహాలు జరుగుతున్నాయి. 1961—62 లో చిత్తరంజన్ కర్మాగారం 20 విద్యుదింజన్లను ఉత్పత్తి చేయవలసి ఉంది.

చెన్నై కర్మాగారం 1959—60 లో 105 ఇంజన్లను అందించింది. ఈ సంవత్సరం పంద ఇంజన్లు లభిస్తాయనుకుంటున్నారు. 1961 మే 31 నాటికి మరో 25 అందుతాయి.

పెరంబూర్ కోచ్ ఫ్యాక్టరీ

1959—60 లో 448 రైలు పెట్టెలు తయారుచేసిన పెరంబూర్ కోచ్ ఫ్యాక్టరీ, 1960—61 లో 620 రైలు పెట్టెలను తయారు చేస్తుందని అనుకుంటున్నారు. 1961—62 లో 650 పెట్టెలు ఉత్పత్తి అవుతాయి. మూడవ ప్రణాళికా కాలంలో యీ ఫ్యాక్టరీ మీటర్‌గేజ్ మూడవ తరగతి రైలుపెట్టెలను, మోటారు వాన్లు, పార్సిల్ వాన్లను, బ్రాడ్‌గేజ్ ఇ. యు. పెట్టెలు యింకా అన్ని రకాల రైలు కార్లను తయారు చేయటం ప్రారంభిస్తుంది.

ప్రభుత్వరంగంలో డీసెల్ ఇంజన్లను తయారు చేయటం జరుగుతుందని మంత్రి చెప్పారు. ఈ కర్మాగారానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

పెరంబూర్ కోచ్ ఫ్యాక్టరీ ఇతర దేశాల పోటీకి గూడా తట్టుకొని రైలు పెట్టెలను ఎగుమతి చేయగల స్థితిలో ఉన్నట్లు మంత్రి తెలియజేశారు.

ఖోస్లా సంఘం చేసిన సిఫార్సులకు అనుగుణంగా వంతెనలు, వరదలకు సంబంధించిన పనులకు ఒక ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు రైల్వే మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెల్లడించారు.

'సూరీప్రసాద్ సిద్ధాంతాన్ని పొందుపరుస్తూ ఏడు డీసెల్ ఇంజన్లు పశ్చిమ జర్మనీలో తయారవుతున్నాయనీ, మొదటి ఇంజను భారత దేశానికి రవాణా అవుతున్నదనీ ఆయన తెలిపారు.

రవాణా రాహితీలు

అదనంగా మరో 13 వస్తువులకు రవాణా రాహితీలు లభించాయి. వీటితో యీ రకమయిన సరుకుల సంఖ్య యిప్పుడు 38 కి పెరిగింది.

1959—60 లో వివిధ మార్గాల మీద కొత్తగా 192 రైళ్లను ప్రవేశ పెట్టారు. 124 రైళ్లను పొడిగించారు. 1960 డిసెంబరు 1 వరకు 76 కొత్త రైళ్లను ప్రవేశపెట్టి 56 రైళ్లను పొడిగించారు.

మరి రెండు జనతా రైళ్లు ప్రవేశ పెట్టరని, ఇప్పుడున్న జనతా రైళ్ల ప్రయాణ ప్రాంతాలు, వేగం విస్తరింప జేయడం లేదా పెంచడం జరిగిందని కూడా రైల్వే మంత్రి అన్నారు. మూడు అంచెలుగా పడక వసతిగల మూడవ తరగతి కోచీలను 450 కిలోమీటర్లకు పైగా ప్రయాణించే మీటర్ గేజీల మీద కూడా ప్రవేశ పెట్టారు. మొదటి తరగతి పెట్టెలలో అదనపు పంకాలు అమర్చడానికి అదేశాలు వెళ్లాయి.

ద్వితీయ ప్రణాళిక మొదటి నాలుగు సంవత్సరాలలోన 779 స్టేషనులలో విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కలిగించారు. ఈ ఏడాది మరి 380 స్టేషనులకు ఈ వసతి కలిగించదలచారు. రైల్వే వినియోగదార్లకు పెద్ద పట్టణాలలోను, బస్తీలలోను ఇంటివద్ద సరుకుల బట్వాడా, స్వీకరణకు ఏర్పాట్లు త్వరితంగా రవాణా, ఎక్స్‌ప్రెస్ గూడ్సు బండ్లు నడపడం వంటి సౌకర్యాలను కూడా రైల్వే మంత్రి వివరించారు.

ప్రమాదాలు

కిందటి జూలైలో మదురలో జరిగిన ప్రమాదంలో రైలు పెట్టెలు పైన ఎక్కి ప్రయాణం చేస్తున్నవారికి సంభవించిన ప్రమాదాలు మినహా ఈ ఏడాది పెద్ద రైలు ప్రమాద మేదీ సంభవించలేదు. అయితే సాధ్యమైనంత వరకు చిన్న ప్రమాదాలను కూడా నివారింప జేయడానికి చేస్తున్న కృషిని నడలించలేదు. జీవన వ్యయం, తలసరి ఆదాయం పెరిగినందున రైలు ప్రమాదాల సందర్భంలో చెల్లించే పరిహారం గరిష్ఠ పరిమితిని పదిహేను రూపాయల నుంచి ఇరవై వేలకు పెంచే శాసనాన్ని త్వరలోనే పార్లమెంటులో ప్రతిపాదించ దలుస్తున్నారు.

టిక్కట్లులేని ప్రయాణాలు

రైల్వేబోర్డు అధ్వర్యాన ఉన్న కేంద్ర సంఘం సమర్థవంతగా చేసిన సర్వే ఫలితంగా టిక్కట్లు లేని ప్రయాణాలు పెద్దగా తగ్గలేదని తెలియ వచ్చింది. ఈ సాంఘిక దోష నిర్మూలనలో పార్లమెంటు సభ్యుల, ప్రజల సహకారానికి మంత్రి విజ్ఞప్తి చేశారు.

కొత్త పన్నుపరిహారం కేసుల విషయంలో పరిస్థితి మెరుగుపడింది. 1958—59 లో వచ్చిన కేసులు 464,071 కాగా 1959—60 లో వచ్చినవి 438,986 మాత్రమే. అయితే పరిహారంగా చెల్లించవలసిన మొత్తం ఇంకా హెచ్చుగానే సాలుకు నాలుగు కోట్ల రూపాయలుగా ఉంటున్నది. కొత్తగా ప్రవేశపెట్టే ఉమ్మడి బాధ్యత పద్ధతి కింద, ఈ విషయంలో తగిన చర్యలకు ఇకముందు మరింత శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది.

రైల్వే శాఖ ద్వారా అహారం తినుబండారాల నన్నయి ఏర్పాట్లు, మరికొన్ని స్టేషనులలోను, రైళ్లలోను చేశారు. ఇందు కింద వచ్చిన మొత్తం లోటు 1958—59 లో వచ్చిన 11 లక్షల నుంచి 1959—60లో నాలుగు లక్షలకు తగ్గింది. 1960—61లో కూడా నాలుగు లక్షలు నష్టం రావచ్చునని భావిస్తున్నారు. రైల్వే సర్వీసులను మెరుగు పరచడంలో సహాయపడిన పెక్కు అనధికార సంస్థలను ఈ సందర్భంలో రైల్వే మంత్రి అభినందించారు.

అవినీతి నిర్మూలన

రైల్వేసిబ్బందిలో అవినీతి నిర్మూలనకు గాను 1959—60 లో 1598 కేసులు సిద్ధంచేసి 1292 కేసులలో క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. అక్రమాలు కొనసాగించినందుకు మూడు ప్రయివేటు కంపెనీలను అవాంచనీయంగా నిర్మయించారు. హఠాత్తుగా దాడులు, చెక్కింగులు ద్వారా రక్షణ దళం వారు రైల్వేల ఆదాయానికి వస్తున్న నష్టాన్ని నివారించదలచారు.

రైళ్లలో భద్రతకు, సురక్షితంగా ప్రయాణాలకు రాష్ట్ర పోలీసుల సహకారంతో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొన్నారు. కండక్టర్లు, ట్రావెలింగ్ టికెట్సు ఎగ్జామినరు మొదటి తరగతి పెట్టెలలోను, మహిళల పెట్టెలలోను రక్షణ ఏర్పాట్లు సరిగా ఉన్నదీ లేదీ ప్రత్యేకంగా అజ్మాయిషీ చేస్తున్నారు. నిర్ణీతమైన మెయిల్, ఎక్స్‌ప్రెస్ బండ్లలోని మహిళలు ప్రయాణం చేసే పెట్టెలలో ప్రత్యేకంగా "పుష్ బటన్" ఏర్పాట్లు చేశారు.

దొంగతనాలవల్ల ప్రజలకు, రైల్వేలకు జరుగుతున్న అస్తి నష్టం పట్ల మంత్రి తన ప్రసంగంలో తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేశారు. ఇలా పోయిన అస్తుల కిమ్మతు 1959—60 లో సుమారు 50 లక్షల రూపాయలు. ఇది ఆ కిందటి ఏడాది కంటె కాస్త తక్కువ. దొంగతనాల సంఖ్య కూడా తగ్గింది. 1958—59 లో 95692 కేసులు కాగా 1959—60 లో 74434 కేసులు వచ్చాయి. ఉమ్మడి చెక్కింగ్‌లు, నడుస్తున్న రైళ్లకు విద్యుద్దీపాలు అమర్చడం, రైలు పట్టాలను ధ్వంసం చేసే కేసుల పరిశోధనకు కేంద్రం ఏర్పాటు వంటి ఏర్పాట్ల ద్వారా ఈ నష్టాలను నివారించదలచారు. రైల్వే మండలాలలోను, రాష్ట్రాలలోను నేరాల వివరాలు, నేరస్థుల తీరును పరిశోధించడానికి రైల్వే బోర్డులో కేంద్ర దర్యాప్తు సంస్థాన్ని విడిగా నెలకొల్పారు. రైల్వే స్టోర్సు, డిపోలు, కర్మాగారాలలో విద్యుత్ యంత్రాలను అమర్చి, రహస్యంగా జరిగే దొంగతనాలను కూడా పట్టుకొనడానికి పరిశోధనలు చేస్తున్నారు.

సిబ్బంది సంక్షేమం

రైల్వేవారు సిబ్బంది సంక్షేమం కోసం ద్వితీయ ప్రణాళికలో 50 కోట్లు ఖర్చు చేస్తున్నారు. వైద్య సౌకర్యాలు క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయి. రైల్వే అనుమతులు, డిస్పెన్సరీలు, ఆరోగ్య కేంద్రాల సంఖ్య, క్షయ రోగులకు ప్రత్యేకించిన మంచాల సంఖ్య, మోటారు డిస్పెన్సరీలు పెరిగినవి. గృహ వసతికి కట్టడాల నిర్మాణం హెచ్చింది. రైల్వే సిబ్బంది పిల్లలకు చెందిన ఏకోపాధ్యాయ పాఠశాలలో కొన్నింటిని ఇద్దరు ఉపాధ్యాయుల పాఠశాలలుగా మార్పు చేస్తున్నారు. కొత్తగా ఏకోపాధ్యాయ పాఠశాలలు కూడా నెలకొల్పుతున్నారు. పిల్లలకు సబ్సిడీ మీద హాస్టళ్లు, విశ్రాంతి భవనాలు, స్కాలర్‌షిప్పులు కూడా పెంచారు. ఉమ్మడి సంక్షేమ నిధికి జమకట్టే మొత్తాన్ని హెచ్చించారు. కార్మిక సహకార సంఘాల ద్వారా రైల్వే పనులు జరిపించడాన్ని ప్రోత్సహిస్తున్నారు. కొనుగోలు సహకార సంఘాలు కూడా రైల్వే సిబ్బందికి ఉన్నాయి.

వేతనాల సంఘం సిఫారసు చేసిన ప్రకారం ప్రతిపదికి వేతనం నిర్ణయించేపని పూర్తి కావస్తున్నది. వచ్చే నెల చివరకు ఇందుకు సంబంధించిన బకాయి మొత్తాన్ని చెల్లించివేస్తారు. వేతనాల సంఘం చేసిన ప్రధానమైన సిఫార్సులను ఆమోదించినందున పది లక్షల మందికి సగటున నెలసరి వేతనం ఏడు రూపాయల చొప్పున పెరుగుతుంది.

1960 జూలైలో ఎనిమిదున్నర లక్షల రోజుల పనికి నష్టం తెస్తూ అసమంగా జరిగిన సమ్మె మినహా కార్మికులకు, రైల్వే శాఖకు మధ్య సంబంధాలు సంతృప్తికరంగా ఉన్నాయి. అనేక రకాలుగా సిబ్బంది సహకారం తీసుకొనడానికి రైల్వేశాఖ కృషి చేస్తున్నది. ఇందుకుగాను వివిధ స్థాయిలలో 350 ఉమ్మడి సంఘాలను నెలకొల్పింది. ఈ సంఘాల ద్వారా రైల్వే సౌకర్యాలు పెంచ దగిన మార్గాలను సిబ్బంది సూచించవచ్చు.

సిబ్బంది శిక్షణకు ఏర్పాట్లు, ప్రత్యేకమైన బహుమతులు వగైరాల ద్వారా ప్రోత్సాహం, విశ్రాంతికి, సాంస్కృతిక కార్యకలాపాలకు, క్రమంగా హిందీ భాషను ప్రవేశ పెట్టడానికి చేసిన ఏర్పాట్లను కూడా రైల్వే మంత్రి తన ప్రసంగంలో వివరించారు.

భూటాన్ ఉత్తర సరిహద్దు సమస్య

చైనాతో భారత ప్రభుత్వమే వ్యవహరించాలని మహారాజా అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : భూటాన్ ఉత్తర సరిహద్దుకు సంబంధించిన ఏ సమస్య విషయంలోగాని చైనాతో భారత దేశమే వ్యవహరించాలని తాము తమ ప్రభుత్వం తరఫున ప్రధాని నెహ్రూను అభ్యర్థించినట్లు భూటాన్ మహారాజా నేడిక్కడ ప్రకటించారు.

మహారాజా వారం రోజులపాటు ఢిల్లీలో వుండి ఈ పుదయమే తెంగ్ రూరు వెళ్ళారు. ఆ వెళ్ళే ముందే ఈ ప్రకటన చేశారు.

భారత ప్రభుత్వంతో తమ సంప్రతింపులు సంతృప్తికరంగా సమాప్తం కావటం తమకు సంతోషంగా వున్నదని కూడా ఆయన అన్నారు.

చైనా భారత ప్రభుత్వోద్యోగులు సరిహద్దు సమస్య గురించి సమాలోచనలు సాగించినప్పుడు చైనావారు సిక్కిం, భూటాన్‌ల ఉత్తర సరిహద్దుల గురించి భారతీయులతో చర్చించ నిరాకరించినట్లు నిన్న పార్లమెంటుకు సమర్పించబడిన నివేదిక తెలుపుతున్నది.

చైనాదేశ పటాలలో, భూటాన్‌కు చెందిన 250 చదరపు మైళ్ళ ప్రాంతం చైనాదిగా చూపబడింది. ఈ ప్రాంతం భూటాన్‌కు ఈశాన్యదిశగా వుంది.

లుముంబా హత్యపై రాజ్యసభలో ప్రశ్న

ప్రభుత్వ మౌనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 : కాంగో మాజీ ప్రధాని శ్రీ పాట్రిస్ లుముంబా, వారి అనుచరులు కటాంగాలో హత్య చేయబడటంపట్ల నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా ప్రభుత్వానికి ఈ దారుణ హత్య గురించి ఎటువంటి సమాచారమైనా అందిందా అని, ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోదలచిందని ప్రశ్నించారు.

ఈ స్వల్ప వ్యవధి సమాచారానికి ప్రధాన మంత్రి బాజరు కాలేదు. ప్రభుత్వంనుంచి సమాధానం లేకపోగా, అప్పుడు డా. రాధాకృష్ణన్ సమావేశాన్ని రేపటికి వాయిదా వేశారు.

లుముంబా హత్యకు వివిధ దేశాల ప్రజల కోపోద్రిక్తత

ఢిల్లీ, మాస్కో, బెల్‌గ్రేడ్‌లలో బెల్జియం అమెరికన్ రాయబారి కార్యాలయాలపై దాడి

ఢిల్లీ, ఫిబ్రవరి 14 : కాంగో ప్రధాని లుముంబా హత్యకు నిరసనగా ఆఫ్రికా విద్యార్థుల గుంపు "వగ తీర్చుకునేదాకా నిద్ర లేదు" "సామ్రాజ్యవాదం నశించాలి" అన్న బోర్డులతో నినాదాలు చేస్తూ, బెల్జియం రాయబార కార్యాలయం కిటికీ అద్దాల పగలకొట్టారు. ఈ గుంపు కుళ్ళిపోయిన కోడిగుడ్లు, రాయులగవండ్లు విసిరేశారు. బహ్యరాజ్యసమితి తుద్ద దండగ అంటూ కేకలు వేశారు.

అమెరికా రాయబార కార్యాలయం ముందు కూడా వీరు నినాదాలు చేశారు. అమెరికా రాయబార కార్యాలయం అధికారికి సమర్పించిన పత్రంలో వీరు 'లుముంబా 'లుముంబా హత్య అతి దారుణమైందిగా''ను, లుముంబాను "ఆఫ్రికా స్వాతంత్ర్యం కోసం అసువు అర్పించిన అమర వీరుల చిహ్నంగాను" అభివర్ణించారు. వీరి నివేదిక పత్రాన్ని రాయబార కార్యాలయ సలహాదారు (మంత్రి) శ్రీ ఎడ్వర్డు పి. మిచ్చెల్ స్వీకరించారు.

వినతి పత్రంలో బెల్జియన్లను ఆఫ్రికా ప్రజలకు వ్యతిరేకంగా చేరిన కుట్రదార్లుగా, మారణహోమానికి బాధ్యులుగా నిందించి, ఆ బెల్జియం దురాక్రమణదారులకు సహాయం చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాని అధిక్షేపించారు. చెప్పుకోటానికి అర్హతగల ప్రతి ఆఫ్రికా స్వతంత్ర రాజ్యం, సమితి సైన్యం నుండి తాము ఉపసంహరించుకోటం ద్వారా బెల్జియన్లు ఈ దుష్ట చర్యకు నిరసన తెల్పవలసిందిగా కోరారు.

మాస్కోలో

మాస్కో, ఫిబ్రవరి 14 : ఆరు వేల మంది విదేశీ విద్యార్థులు, దేశీయులు (మాస్కో పౌరులు) శ్రీ లుముంబా మరణానికి నిరసనగా, బెల్జియన్ వ్యతిరేక నినాదాలు చేస్తూ, బెల్జియన్ రాయబార కార్యాలయం కిటిక

స్టాన్లీవిల్లీ ప్రభుత్వానికి యుగోస్లావియా, ఘనా, గినీల గుర్తింపు

నెహ్రూ వైముఖ్యం: ఓరియెంటేల్ పై దాడి నివారించాలని ముఖ్యసూచన

బెల్గ్రేడ్, ఫిబ్రవరి 15: లుముంబా ముఖ్య అనుయాయులలో ఒకడైన ఆంటోయినే గిజెంగా నాయకత్వంలో స్టాన్లీవిల్లి ప్రధానకేంద్రంగా పరిపాలన సాగిస్తున్న ప్రభుత్వాన్ని అసలు సిసలు కాంగో ప్రభుత్వంగా యుగోస్లావియా నేడు లాంఛనంగా గుర్తించింది.

కాంగో పార్లమెంటు సమావేశమై ఎవరి ప్రభుత్వాన్ని గుర్తించవలెనో ఇనమిత్తంగా తేల్చివేయక కాంగోలోని ఏ ప్రభుత్వాన్నీ గుర్తించ తాను సిద్ధపడలేదని భారత ప్రధాని నెహ్రూ నేడు న్యూఢిల్లీలో రాజ్యసభలో ప్రకటించారు.

యుగోస్లావియా విదేశాంగ శాఖ మంత్రి శ్రీ కోచా పోపోవిక్ శ్రీ గిజెంగాను ఒక టెలిగ్రామ్‌పంపుతూలుముంబా ప్రభుత్వం తర్వాత కాంగోలో చట్టబద్ధమైన ప్రభుత్వంయొక్క అధికారగా ఆయనను యుగోస్లావియా గుర్తిస్తున్నట్లు తెలియజేశారు.

శ్రీ లుముంబా ఘాతుక హత్యకు తీవ్రవిచారం తెల్పుతూ కాంగో స్వాతంత్ర్యం, ప్రాదేశికాధికారం, సర్వతోత్తక ప్రతిపత్తి కాపాడడంలో శ్రీ గిజెంగాకు సర్వవిజయాలను కోరికతో కోరారు.

గిజెంగాకు పోలెండుతంతి

వార్సా, ఫిబ్రవరి 15: పోలెండు ప్రధాని శ్రీ జోసఫ్ సిరన్‌కీవిక్జ్ "కాంగో రిపబ్లిక్ ఉపప్రధాని" శ్రీ అంటోయినే గిజెంగాకు, లుముంబా దారుణహత్యపట్ల విచారం వెల్లడిస్తూ టెలిగ్రామ్ పంపారు.

లుముంబా హత్యకు బాధ్యత సామ్రాజ్యవాదులు, వారిబంట్లు, సమితిజెండా నీడన జరుపుతున్న వారూ బాధ్యులని ఆయన ఆతంతిలో పేర్కొన్నారుకూడా.

సామ్రాజ్యవాదులపై సాగిస్తున్న సమరంలో కాంగో ప్రజలకు పోలెండు అండదండలు వుండగలవని ఆయన హామీ యిచ్చారు.

నెహ్రూ వైఖరి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: కాంగో పార్లమెంటు సమావేశమై ఎవరిని ప్రభుత్వి రథసారథిగా గుర్తించవలెనో తేల్చి చెప్పేవరకు కాంగోలోని ఏ ప్రభుత్వాన్నీ భారత్ గుర్తించదలచలేదని ప్రధాని నెహ్రూ నేడు లోక్‌సభలో విశదంచేశారు.

ఓరియంటేల్ రాష్ట్రం రాజధానియైన స్టాన్లీవిల్లిలో పరిపాలన సాగిస్తున్న లుముంబా అనుయాయులను గుర్తించడం విషయమై శ్రీ భూపేష్ గుప్త ప్రశ్నించగా ప్రధాని పై విధంగా స్పష్టంచేశారు.

ఇంతకుముందు లోక్‌సభలో కాంగో సమస్యపై చేసిన ప్రకటన పోలిన ప్రకటనే శ్రీ నెహ్రూ రాజ్యసభలో కూడా చేశారు. అనంతరం శ్రీ భూపేష్ గుప్త పై ప్రశ్న వేశారు.

శ్రీ నెహ్రూ తన సమాధానంలో యిలా పేర్కొన్నారు: -

"ఆయనముఖం ఈ యనముఖం నచ్చిందని, ఆయన విధానం, ఈయన విధానం మెచ్చదగిందని ఆయన్ను కాని ఈయన్ను కాని గుర్తించడం మా అభిమతం కాదు.

"ఎవరిని గుర్తించాలి అన్న విషయం నిర్ణయించవలసింది కాంగో పార్లమెంటు. అదేదో తేల్చేంగుకు పార్లమెంటే సమావేశం కావాలి. అది జరగకపోతే ఎవరిది అసలు సిసలు ప్రభుత్వం అన్న విషయం పై వాదోపవాదాలు జరుగుతూ నేవుంటవి.

"అసలు గుర్తింపు ప్రస్తావన ఎందుకు వస్తుందో, భారత్ గుర్తించడం వల్ల ఎవరికి ఏమి వొరుగుతుందో అర్థంకాకుండా వుంది.

పని చెయ్యని ప్రభుత్వాలను గుర్తించడం ఈ మధ్య ఒక అలవాటు అయిపోయింది.

అక్కడ (అనగా ఓరియంటేల్ రాష్ట్రంలో) ఒక ప్రభుత్వం పని చేస్తూ వుండవచ్చు. సమితికనుక తక్షణమే లేదా త్వరగా చర్య తీసుకొనకపోతే పోంచే, మెంబుటూ దళాలు ఓరియంటేల్ రాష్ట్రం కబళించివేయ గలవు. సమితి తప్పనుకెవ్వయినా ఎట్టి చర్య తీసుకొనరాదన్న విషయం గమనించారి.

భారత్, ఇతర ఆసియా, ఆఫ్రికా రాజ్యాలు సూచించిన పద్ధతిలో భద్రతామండలి కాంగో విషయమై ఇదమిద్ధమయిన కొత్త విధానాన్ని ప్రకటించ గలదని భారత్ ఆశిస్తూవున్నది.

కాంగోలోని సమితి సైనిక కార్యాలయానికి స్పష్టమయిన ఆదేశాలు వుండాలి. అంతేగాక ఐక్య, స్వతంత్ర, సర్వతోత్తక కాంగో రిపబ్లిక్ స్థాపనకు దారితీసే చర్య తీసుకొనడానికి తగిన సైనిక సంపత్తికూడా వుండాలి.

"భద్రతామండలి నిర్ణయంవల్ల కాంగో పరిస్థితిలో గొప్ప మార్పు వచ్చినా వచ్చే నేను తప్పక నా సూచనలు మీకు అందజేయగలను.

బెల్జియం బాధ్యత

కాంగో వ్యవహారాలు మహా అసహ్యకరంగా ఉంటున్నవి. విదేశాలు కాంగోలోని కొందరిని బలపరచి దోపిడీముఠాల వలె వ్యవహరించడం అసాధారణం, చిత్రాతిచిత్రం.

కాంగోలో జరిగినదాని కంతటికీ బాధ్యత బెల్జియమ్‌దే.

ఇంకొక దురదృష్టకరమైన విషయం ఉంది. కాంగోలో దురవ్యవస్థకు బెల్జియమ్‌కు ప్రత్యక్షసంబంధం వుంటే అగ్రరాజ్యాలు, ముఖ్యరాజ్యాలు కాంగోలో జరుగుతున్నదంతా సహించినవి. వాటిని ప్రోత్సహించినా ప్రోత్సహించి వుండవచ్చు. కాంగోలో సమితి ఎటూ కదలలేకపోవడానికి కారణమిదే.

"నెలనెలా, వారంవారం, దినదినమూ కాంగోలో పరిస్థితి అధ్వాన్నమైపోతున్న విషయం సమితిదృష్టికి తేబడింది. అయినా అలానే కొనసాగనిచ్చారు. ఘోరాతిఘోరం జరిగేవరకు మిన్నకున్నారు.

"కెన్నెడీ (అమెరికా) ప్రభుత్వం రూపొందిస్తున్న కొత్త విధానాన్ని కొన్ని రాజ్యాలు ప్రతిఘటించడం మరొక దురదృష్టకరమైన విషయం. కాంగోలో పూర్వపు అమెరికా ప్రభుత్వ విధానాలు సంతృప్తికరంగా లేవన్న ఉద్దేశంతో కొత్తవిధానాన్ని కూడా తిరస్కరించడం ఏమి సబబు?"

ఘనా, గినీల గుర్తింపు

అక్రా, ఫిబ్రవరి 15: కాంగో రిపబ్లిక్ అంతటా ప్రభుత్వాధికారాలు చెలాయించగలఅధికారం స్టాన్లీవిల్లీలో పరిపాలన సాగిస్తున్న గిజెంగా ప్రభుత్వానికే కలదని తాము గుర్తించినట్లు ఘనా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

శ్రీ గిజెంగాకు ఘనా ప్రభుత్వం నేడొక సందేశం పంపుతూ సాధ్యమైన సహాయంచెయ్యగలమని హామీ ఇచ్చింది.

బెల్జియనుల బర్తరఫ్

ఘనాలోని కొందరు బెల్జియనులు 48 గంటలలో దేశం వదలి వెళ్లిపోవాలని ప్రభుత్వం ఉత్తరువులు చేసింది. మరికొందరి నివాసానుమతిపత్రాలను పరిశీలిస్తూ ఉన్నది.

"కాంగో ఏకైక చట్టబద్ధమైన ప్రభుత్వం"గా శ్రీ గిజెంగా నాయకత్వానకల స్టాన్‌లీవిల్లీ ప్రభుత్వాన్ని గినీ గుర్తించినట్లు కోనాక్రీలో నేడు ప్రకటించబడింది.

గిజెంగాను పూర్తిగా బలపరచడానికి కూడా గినీప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రాంతంలోని భూమి శిస్తు మాఫీ సౌకర్యం

తెలంగాణాకు వర్తింపు: మంత్రి ప్రకటన: నల్లగొండ పరిషత్తు బడ్జెట్ ఆమోదం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైదరాబాదు, ఫిబ్రవరి 15: నల్లగొండజిల్లా పరిషత్తు శ్రీ టి. వి. సీతారామరావు అధ్యక్షతన సమావేశమై 1961-62 సంవత్సరానికి మిగులు బడ్జెట్‌ను ఆమోదించింది. మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రసంగిస్తూ ఆంధ్రలోవున్న భూమిశిస్తు మాఫీపద్ధతిని తెలంగాణాకుకూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని చెప్పారు.

శ్రీ సీతారామరావు ప్రసంగిస్తూ ఆహారోత్పత్తి, రహదార్లు, త్రాగునీటి బావులు, వైద్య సౌకర్యాల విస్తరణ, మొదలయినవి ఈ బడ్జెట్‌లో చేరివున్నవని తెలిపారు.

1961-62 బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం రాబడి రు 37.28 లక్షలు, ఖర్చు రు. 35 37 లక్షలు. కాగా మి 1.91 లక్షలు. ఇక రాబడెట్లో సెకండరీ విద్య విస్తరణకు రు 14.62 లక్షలు, గ్రామీణ రహదార్లకు రు 6.92 లక్షలు ఖర్చుచేయ సంకల్పించారు. హరిజనులు, వెనుకబడిన తెరగతుల అభ్యున్నతికి రు 478 వేలు ఖర్చుచేయ నిర్ణయించారు. గ్రామీణ వైద్యశాలలకు రు 3600 కేటాయించారు.

బడ్జెట్ పై చర్చను శ్రీ డి. వెంకటేశ్వరరావు ప్రారంభిస్తూ అధికార, అనధికారులంతా ప్రణాళిక లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. ద్వితీయ ప్రణాళికను ఈ జిల్లాలో అమలుచేయటంలో కొన్నిలోపాలు కన్పించినవని, తృతీయ ప్రణాళికలో అవి సరిదిద్దబడగలవని ఆశిస్తున్నామన్నారు.

మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ కరవు పనులు ప్రస్తావించారు. ఆంధ్రప్రాంతంలో వున్న భూమిశిస్తు మాఫీ సౌకర్యాలను తెలంగాణాకు కూడా వర్తింప జేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు.

కలెక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ జిల్లాలో ఆహార పరిస్థితిని సమీక్షిస్తూ 75 చౌకరుకాణాలు తెరవబడినవని, 11 వేల మణుగుల బార్లీ బియ్యం దిగుమతి చేసుకున్నామని తెలిపారు.

శ్రీ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్తు కార్యక్రమం విజయవంతంగా అమలు చేయాలంటే అధికారులలో పరస్పర సహకారం ముఖ్యమని అన్నారు. శ్రీయుతులు రాజేశ్వరరావు, దొడ్డా నరసయ్య, సీతారామరెడ్డి, ప్రసంగించారు.

భూమిశిస్తు మాఫీ ఇవ్వాలని, చౌకరుకాణాలు తెరవాలనీ, సహాయ పనులకు రు 20 లక్షలు గ్రాంటు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని కోరడానికి నిశ్చయించారు.

ఆలేరు సమితిలో యువజన క్లబ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15: ఆలేరు పంచాయతీసమితిలోని యువజనక్లబ్‌కు శ్రీ టి. పద్మారెడ్డి అనే అభ్యుదయరైతు ప్రారంభంచేశారు. గ్రామీణ యువకులకు అభివృద్ధిపనులకు, జాతీయ పునర్నిర్మాణపనులకు నియోగించడానికి గాను 252 మందితో ఈ క్లబ్ ప్రారంభించారు.

సాంఘిక విద్యాప్రచారకులు శ్రీ పి. చెన్నకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణ జయప్రదం కావడానికి యువజనక్లబ్‌లు నిర్వహించగలపాత్రను వివరించారు.

సర్వోదయ కార్యకర్తలకు శిక్షణ శిబిరం

హైదరాబాద్, ఫిబ్రవరి 15:— సర్వోదయకార్యకర్తలకు శిక్షణ ఇచ్చే నిమిత్తం మార్చి 12 నుండి నల్గొండజిల్లా సర్వేలులో మూడునెలలపాటు శిక్షణ శిబిరమును నిర్వహిస్తున్నారు. వివిధ జిల్లాలనుండి వందమంది కార్యకర్తలు శిక్షణ పొందుతారు. మంత్రులు, సర్వోదయనాయకులు ఉపన్యసిస్తారు.

కమ్యూనిస్ట్ దురాక్రమణ ప్రమాదం దృష్ట్యా

బ్రిటన్ రక్షణకు వచ్చేఏడు 165½ కోట్ల పౌన్లు కేటాయింపు

రష్యా, అమెరికాల సైనిక వ్యయంతో పోల్చితే తక్కువేనని అధికార ప్రకటన

లండన్, ఫిబ్రవరి 14: సోవియట్ రష్యా, చైనాల సైనిక శక్తులను దృష్టిలోవుంచుకొని, 1961-62 లో రక్షణ దళాలకు 1,655,600,000 పౌన్లు కేటాయించాలని నిశ్చయించినట్లు నేడిక్కడ ప్రచురించిన అధికారపత్రం (వైట్ పేపర్) తెలుపుతోంది. క్రిందటి సంవత్సరం దీనికొరకు 1,629,830,000 పౌండ్లు కేటాయించారు.

కెన్యా మలయాలలో రిజర్వుదళాలు ఈ కేటాయించిన సొమ్ముతో ఏర్పాటు చేస్తారు. క్రిందటి సంవత్సరం ఖర్చు అయిన మొత్తంతో సరిపోల్చుచూస్తే ఈ మొత్తం 39 మిలియన్ పౌండ్లు ఎక్కువవుందని తెలుస్తోంది.

"ప్రభుత్వం అన్నిదళాలను ఈ క్రింది సంఖ్యల్లో ఏర్పాటు చేద్దామని ఉద్దేశిస్తున్నది: రాయల్ నావికాదళం 80,000, సాయుధదళాలు 165,000 నుంచి 180,000 వరకు, వైమానికదళం 135,000" అని ఈ అధికారపత్రం తెలియజేస్తున్నది.

అమెరికా, రష్యాలు రక్షణ పరిశోధన, ప్రయోగాలమీద ఇంగ్లండుకన్న ఎక్కువ వెచ్చించాయని చెప్తూ ఇట్లా పేర్కొన్నారు.

"మేము అంతటి అంతిస్థుని అందుకోలేక పోయినప్పటికీ రక్షణ కార్యాలయ శక్తివంతంగా ఆర్థికవంతంగా సాగిపోయేందుకు వీలుగా రక్షణ పరిశోధనలను, ప్రయోగాలను కొనసాగిస్తాము"

వాలంటీరు దళాలకు, మామూలు సైనిక దళాలకు మధ్యనున్న సంఖ్యా భేదాన్నిగూర్చి చెబుతూ "సైనిక దళాలకు ఉద్వాసనచెప్పి వాలంటీరు దళాలపై ఆధారపడటం కష్టమైనపని. అయినప్పటికీ దానిని వొప్పుకునేందుకు వెనుదీయమని పేర్కొన్నారు.

"సోవియట్, చైనాల సైనిక శక్తి పశ్చిమ రాజ్యాలకు అనుకూలమైన దేశాలపై ప్రత్యక్ష చర్యలకు ఉపయోగిస్తున్నారు. లేకపోతే ప్రపంచంలోని ఏ భాగంలోనైనా ప్రచ్ఛన్నకర పరిస్థితులలో జోక్యం కలిగించుకోడానికి ఉపయోగిస్తున్నారు.' అని తెలిపారు.

"అంతే కాకుండా, చిన్న రాజ్యాలపై వత్తిడి తెచ్చి, హానికరమైన తమ కమ్యూనిస్టు కార్యకలాపాలను సాగించుకునేందుకు మిలటరీ శక్తిని వాడుకొంటున్నారు."

"సాధారణ నిరాయుధీకరణ జరిగేదాకా, పశ్చిమ రాజ్యాలు సరిపోయినంత సైనిక శక్తి ఏర్పాటు చేసుకోవడంవల్లనే శాంతి నెలకొనగలదు. దానివల్లనే సోవియట్ రష్యా, చైనాల దురాక్రమణను అరికట్టడంకూడా జరుగుతుంది." అని ఈ అధికార పత్రంలో సూచించారు. ఈ సందర్భంలో సోవియట్ జలాంతర్గాముల విషయాన్ని ప్రస్తావించి, తాము కూడా వీటిని ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయగలమని తెలిపారు.

"దురాక్రమణదారుని ఎదుర్కొనేందుకు సూత్రమే ఆయుధాల సుపయోగించాలనే ప్రతిపాదనను మేము ఆహ్వానిస్తున్నాము.

మధ్యభారత్ మెట్రిక్ ఇంటర్ పరీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15: మధ్యభారత్ ఇంటర్ మెట్రిక్ పరీక్షలు ఏప్రిల్ 4 న ప్రారంభమవుతాయని భోపాల్‌లోని సెకండరీ విద్యాసంచాలకార్యాలయం తెలిపినట్లు చాదర్‌ఘాట్ ప్రభుత్వోన్నత పాఠశాల ప్రిన్సిపాలు ప్రకటిస్తున్నారు. ప్రవేశానుమతి పత్రాలు మార్చి 16 నుంచి అభ్యర్థులకు పంపిస్తారు.

* * *

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామపరిశ్రమల మండలి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా శ్రీ యం. వి. రాజగోపాలన్ ఈ నెల 11 నుంచి బాధ్యతలు స్వీకరించారు.

* * *

వరంగల్లుజిల్లా, పరకాల తాలూకా, కొడవటంచ ఆలయానికి చెందిన శ్రీ లక్ష్మీనృసింహస్వామి జాతర 22 నుంచి మార్చి 8 వరకు జరుగుతుంది.

* * *

జనవరిలో నాగార్జునసాగరు ప్రాజక్టును 84293 మంది సందర్శించారు.

చేతివృత్తుల అభివృద్ధి సంస్థ

హైదరాబాదు, ఫిబ్రవరి 15: చేతివృత్తులవారు తయారుచేసిన వస్తువుల, సరుకుల క్రయవిక్రయ సౌకర్యాల సమన్వయంకోసం ఒక చేతివృత్తుల అభివృద్ధి సంస్థ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

చేతివృత్తులను సహకార పద్ధతిన నెలకొల్పి రాష్ట్రమంతటా ప్రభుత్వం విక్రయశాలలను నిర్వహింపచేస్తున్న సంగతి విదితమే.

రమణాయపాలెం పంపింగ్ పథకం

హైదరాబాదు, ఫిబ్రవరి 15: రమణాయపాలెం పంపింగ్ పథకం అమలుకు ప్రభుత్వం ఈ ఏడాది రు 318270 మంజూరు చేసింది. మొత్తం అయ్యేఖర్చు రు 361600. ఇందులో ప్రత్యేకపరోక్షచార్జీలుఅన్నీ చేరివున్నాయి. ఈపథకం బాపట్లతాలూకాలోని సరసాయపాలెం కొత్తపాలెం, రమణాయపాలెం, చెరుకుపల్లి గ్రామాల భూములకు నీటిపర ఫరా సౌకర్యం కలుగజేస్తుంది.

విత్తనాల ప్రాముఖ్యం

హైదరాబాదు, ఫిబ్రవరి 15: మేలురకం విత్తనాల ప్రాముఖ్యం గుర్తింపజేసే ఒకఉద్యమం ప్రపంచమంతటా ఈ ఏడు ప్రారంభమవుతున్నది. ఆహార వ్యవసాయసంస్థ దీనిని ప్రోత్సహించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఈ ఉద్యమానికి 18 వ తేదీన జ్యోతిహోలులో ప్రారంభత్సవం చేస్తారు. భారతప్రభుత్వం ఈ అంతర్జాతీయసంస్థలో సభ్యత్వాన్ని కలిగివున్నది.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

హైదరాబాదు, ఫిబ్రవరి 15: ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 17 వ తేదీ కారులో ఖమ్మంవెళ్లి 18 వ తేదీన తిరిగివస్తారు.

తృతీయ ప్రణాళిక కాలంలో 1160 మైళ్ల కొత్త రైలుమార్గం

దక్షిణాదికి కొంత కేటాయింపు: బొగ్గుగనుల ప్రాంతాల అభివృద్ధికి వీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: తృతీయ పంచవర్ష ప్రణాళికలో కొత్త రైల్వే మార్గాల నిర్మాణానికి, ముఖ్యంగా దక్షిణప్రాంతంలో ఏర్పాటుకు ఎక్కువ డబ్బు మంజూరయే అవకాశాలను గురించి కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడు లోక సభలో ప్రస్తావించారు.

తృతీయ ప్రణాళికలో రైల్వేల స్థానాన్ని గురించి చెబుతూ తమ బడ్జెట్ ప్రసంగంలో శ్రీ జగ్‌జీవన్‌రామ్, కొత్త మార్గాల ఏర్పాటుకు 120 కోట్ల రూపాయలు కేటాయించామని సభవారికి తెలియజేశారు రు 1160 మైళ్లు మార్గం కొత్తగా పడుతుందని వెల్లడించారు. ఇందులో 270 మైళ్ళ రైలు మార్గం బొగ్గుగనులు తదితర పరిశ్రమల అభివృద్ధికి నిర్మిస్తారు. తూర్పు ప్రాంతంలోని హాల్డియా రేవుకు మరొక 50 మైళ్ల మార్గం అవసరమవుతుంది. తక్కిన నిర్మాణాలు రైల్వే పనుల ఉపయోగానికి ఏర్పాటు చేస్తారని శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలిపారు.

ప్రణాళికా సంఘంతో సంప్రదించి, రైల్వే మంత్రిత్వ శాఖవారు కొత్త కేటాయింపులను సమీక్షించారని రైల్వే మంత్రి వెల్లడించారు.

"కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా దక్షిణ ప్రాంతాలలో రాజకీయ, సాంఘిక, ఆర్థికాభివృద్ధుల దృష్ట్యా కొత్త మార్గాలను నిర్మించేందుకు సాధ్యమైనంత ఎక్కువ కేటాయించే అవకాశాలు కలవని నేనాశిస్తున్నాను" అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ తమ ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

కేన్యా మలయాలలో రిజర్వుదళాలు ఈ కేటాయించిన సొమ్ముతో ఏర్పాటు చేస్తారు. క్రిందటి సంవత్సరం ఖర్చు అయిన మొత్తంతో సరిపోల్చుచూస్తే ఈ మొత్తం 39 మిలియన్ పౌండ్లు ఎక్కువవుందని తెలుస్తోంది.

"ప్రభుత్వం అన్నిదళాలను ఈ క్రింది సంఖ్యల్లో ఏర్పాటు చేద్దామని ఉద్దేశిస్తున్నది: రాయల్ నావికాదళం 80,000, సాయుధదళాలు 165,000 నుంచి 180,000 వరకు, వైమానికదళం 135,000" అని ఈ అధికారపత్రం తెలియజేస్తున్నది.

అమెరికా, రష్యాలు రక్షణ పరిశోధన, ప్రయోగాలమీద ఇంగ్లండుకన్న ఎక్కువ వెచ్చించాయని చెప్తూ ఇట్లా పేర్కొన్నారు.

"మేము అంతటి అంతిస్థుని అందుకోలేక పోయినప్పటికీ రక్షణ కార్యాలయ శక్తివంతంగా ఆర్థికవంతంగా సాగిపోయేందుకు వీలుగా రక్షణ పరిశోధనలను, ప్రయోగాలను కొనసాగిస్తాము"

వాలంటీరు దళాలకు, మామూలు సైనిక దళాలకు మధ్యనున్న సంఖ్యా భేదాన్నిగూర్చి చెబుతూ "సైనిక దళాలకు ఉద్వాసనచెప్పి వాలంటీరు దళాలపై ఆధారపడటం కష్టమైనపని. అయినప్పటికీ దానిని వొప్పుకునేందుకు వెనుదీయమని పేర్కొన్నారు.

"సోవియట్, చైనాల సైనిక శక్తి పశ్చిమ రాజ్యాలకు అనుకూలమైన దేశాలపై ప్రత్యక్ష చర్యలకు ఉపయోగిస్తున్నారు. లేకపోతే ప్రపంచంలోని ఏ భాగంలోనైనా ప్రచ్ఛన్నకర పరిస్థితులలో జోక్యం కలిగించుకోడానికి ఉపయోగిస్తున్నారు.' అని తెలిపారు.

"అంతే కాకుండా, చిన్న రాజ్యాలపై వత్తిడి తెచ్చి, హానికరమైన తమ కమ్యూనిస్టు కార్యకలాపాలను సాగించుకునేందుకు మిలటరీ శక్తిని వాడుకొంటున్నారు."

"సాధారణ నిరాయుధీకరణ జరిగేదాకా, పశ్చిమ రాజ్యాలు సరిపోయినంత సైనిక శక్తి ఏర్పాటు చేసుకోవడంవల్లనే శాంతి నెలకొనగలదు. దానివల్లనే సోవియట్ రష్యా, చైనాల దురాక్రమణను అరికట్టడంకూడా జరుగుతుంది." అని ఈ అధికార పత్రంలో సూచించారు. ఈ సందర్భంలో సోవియట్ జలాంతర్గాముల విషయాన్ని ప్రస్తావించి, తాము కూడా వీటిని ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయగలమని తెలిపారు.

"దురాక్రమణదారుని ఎదుర్కొనేందుకు సూత్రమే ఆయుధాల సుపయోగించాలనే ప్రతిపాదనను మేము ఆహ్వానిస్తున్నాము.

ఆంధ్రప్రాంతంలో కొత్త రైల్వే నిర్మాణాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: దక్షిణ రైల్వేలో 20 లక్షల రూపాయలకు మించి ఖర్చు అయ్యే ఈ క్రింది నిర్మాణాలకు 1961-62 బడ్జెటులో 162 లక్షల రూపాయలు కేటాయించారు.

"ఇందులో గుమ్మిడిపూండి-తిరువత్తియూర్ మార్గమును జంటమార్గముగా మారుటకు 20 లక్షలు (188) తెట్టుముసు నూరు శక్స్‌ను జంటమార్గముగా మార్చుటకు రూ 34 లక్షలు (108) ఉప్పుగుండూరు-నూరారెడ్డిపాలెం మార్గమును జంటమార్గం వేయుటకు రూ 20 లక్షలు (163) మనుబోలు-తలమంచి మార్గము జంటమారం వేయుటకు రూ 80 లక్షలు (298) మదరాసు-విజయవాడ శక్స్‌లో విజయవాడ దగ్గర కృష్ణా వంతెన 265 మైలులోని, 3 వ సంబరు వంతెనను బ్రాడ్ గేజ్ ప్రమాణానికి వచ్చేటటు బలపరచుటకు రూ 2 లక్షలు (31) కేటాయించారు. (బ్రాకెట్‌లోని అంకెలు లక్షల్లో ఆనిర్మాణానికి అయ్యే ఖర్చు అంచనా)

రు 20 లక్షలకు మించి ఖర్చు అంచనా వేయబడి అమలు జరుగుతున్న పథకాలకు ఈ క్రింది మొత్తాలు కేటాయించారు.

విజయవాడ డివిజన్

గుంటూరు-తాడేపల్లి మధ్య బ్రాడ్ గేజ్ మార్గము, గుంటూరు-తాడేపల్లి మార్గమునుండి గుంటూరు-తెనాలి మార్గమునకు నుల్లింపు మార్గము వేయుటకు రు 110 లక్షలు (మొత్తము రు 216 లక్షలు ఖర్చు అంచనా వేయబడిన ఈ పథకమునకు ఇంతవరకు రు 50 లక్షలు ఖర్చు అయింది.)

గూడూరు నుండి మనుబోలువరకు జంటమార్గం చేయుటకు రు 8 లక్షలు, హంసవరం - తుని మధ్యమార్గం రీగ్రేడింగ్‌కు రు 2 లక్షలు, తిలమంచినుంచి ముసునూరువరకు జంటమార్గం ఏర్పాటుకు రు 28 లక్షలు తెట్టు-ఉలవపాడు మధ్య జంటమార్గానికి రు 7 లక్షలు, రాజమండ్రిస్టేషన్ పునర్నిర్మాణమునకు రు 2 లక్షలు, ఉప్పుగుండూరు-చినగంజాం మధ్య జంట మార్గమునకు రు 6 లక్షలు, విజయవాడ జంక్షన్ పునర్నిర్మాణమునకు రు 12 లక్షలు, కృష్ణగుంట గూడూరు శక్స్‌లో బ్రాడ్ గేజి మార్పుకు రు 1 లక్షు తెనాలి-గూడూరు శక్స్‌లో ఉలవపాడు - నూరారెడ్డిపాలెం మధ్య జంట మార్గం ఏర్పాటుకు రు 12 లక్షలు, తెనాలి - గూడూరు శక్స్‌లో కడవకుదురు-బాపట్ల మధ్య జంటమార్గానికి రు 16 లక్షలు, రాజమండ్రి-ద్వారపూడి మధ్య జంటమార్గం ఏర్పాటుకు రు 16 లక్షలు, గుడివాడ-భీమవరం మార్గమును బ్రాడ్ గేజి చేసేందుకు (ప్రథమదశ) రు 42 లక్షలు, ద్వారపూడి-సామర్లకోట మధ్య జంటమార్గము వేయుటకు రు 28 లక్షలు, విజయవాడ-మచిలీపట్నం శక్స్-బ్రాడ్ గేజ్‌క్రిందకు మార్పు-గుడివాడ-భీమవరం, విజయవాడ - మచిలీపట్నం శక్స్ (రెండవదశ)కు రు. 109.—

గుంతకల్ జంక్షన్ మీటరు గేజ్ యార్డు పునర్నిర్మాణమునకు రు. 5 లక్షలు.

పాత పథకాల క్రింద మద్రాసు సెంట్రల్ పునర్నిర్మాణం (రెండవదశ) రు. 4 లక్షలు, కోచింగ్ యార్డును చేసిన బ్రిడ్జికి మార్పుట (సెంట్రల్ పునర్నిర్మాణం (ప్రథమ దశ)కు రు. 15 లక్షలు, పెరంబూర్ కాలేజివద్ద అభివృద్ధికి రు. 2 లక్షలు, కేటాయించారు.

కేంద్ర రైల్వేలో కేటాయింపు

కేంద్ర రైల్వేలో రు. 20 లక్షలకు మించి ఖర్చు అయ్యే అనులు జరుగుతున్న పథకాల క్రింద దోన్నకల్ విజయవాడ శక్స్‌లో విజయవాడ-యర్రుపాలెం మధ్య జంటమార్గం వేయుటకు 1961-62 లో రు. 125 లక్షలు కేటాయించారు. రు. 265 లక్షలు ఖర్చు అంచనా వేయబడిన పథకము క్రింద 1960-61 ఆఖరువరకు రు. 10 లక్షలు ఖర్చు అయింది.

చైనాతో ప్రస్తుతం చర్చలు అసాధ్యం

తను పెకింగ్ వెళ్లే ఆలోచనకూడా లేదని లోక్‌సభలో నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: సరిహద్దు వివాదంపై భారత ప్రభుత్వం ప్రస్తుతానికి చైనాతో సంప్రదింపులు జరపదలచలేదని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇవాళ లోక్‌సభలో ప్రకటించారు. అయితే వివాదం ఉన్నంతకాలం, సంప్రదింపులకు అవకాశం లేకపోలేదు. కాని ఎప్పుడు, ఏరకంగా సంప్రదింపులు జరుగతాయన్నది తాను చెప్పలేనని ప్రధాన మంత్రి అన్నారు.

సరిహద్దు సమస్యపై సభలోనిచ్చిన అనేక ప్రశ్నలకు శ్రీ నెహ్రూ సమాధానంచెబుతూ, చౌ ఎన్‌లైతో చర్చలకు తాను ఇంతలో పెకింగ్ వెళ్లడం జరగదని, అసలు ఆ విషయంగురించి ఎటువంటిమాట మంత్రిలేరని తెలియజేశారు.

శ్రీ డి. శర్మ అడిగిన ఒక ప్రశ్నకు జవాబుగా "చైనాకోర్కెలు, మాటిమాటికి మారిపోతున్నవి. వాటితోపాటు ఘనమూ కూరడమనేది చాలా కష్టం ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో చాలా భూభాగం తమదని చైనావారు అంటున్నారు వారు మొదట్లో చెప్పిన వాటికి, చర్చల సందర్భంలో చూపిన వ్యావులకు పొలిక లేదు" అన్నారు.

రష్యా మధ్యవర్తిత్వం

ఇటు భారతదేశానికి అటు చైనాకు మిత్రులుగాఉన్న రష్యావంటి రాజ్యాలే వైన ఈ సరిహద్దు తగాదా పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నాయా అని శ్రీ చిత్తూబిమిశ్రా అడిగారు.

"అలా ప్రయత్నిస్తున్నట్లు పైకివాకిలు కన్పించడంలేదు. లోలోపల జరుగుతున్నదో తెలియదు" అని ప్రజానిజవాబిచ్చారు.

సంప్రదింపులకు సరియైన వాతావరణం ఖరీదేందుకుగాను, కొన్ని కొన్ని దనులు చేయరాదంటూ చైనా భారత ప్రభుత్వాలు ఒక పరతులు ఆమోదించాయి. మరి ఇప్పుడు ఉభయ ప్రభుత్వాలకు అధికారుల నివేదిక అందినదా గాబట్టి, ఇంకా ఆ పరతులను ప్రభుత్వం పాటిస్తునే ఉంటుందా అని డా॥ రామసుభాగ్ సింగ్ అడిగారు.

శ్రీ నెహ్రూ: భారత ప్రభుత్వంకట్టుబడి ఉండాల్సిన పరతులేవీలేవు.ఉభయ దేశాలు ఆక్రమించుకొని ఉన్న ప్రదేశాలవద్ద సరిహద్దును ఉల్లంఘించరాదని మాట అనుకోడం గురించి గౌరవ సభ్యుడు ఉదహరిస్తున్నారనుకుంటా.మామూ

భూటాన్ మహారాజా ఫిబ్రవరి 10-న న్యూఢిల్లీలోని ఖాదీ గ్రామోద్యోగ భవన్ దర్శించి, అక్కడవున్న దుప్పట్లను పరిశీలిస్తున్న దృశ్యం.

50 వేల చతురపు మైళ్లు భారతప్రాంతంపై చైనా కన్ను

నానాటికి పెరుగుతున్న పెకింగ్ ఆశ: అధికారుల నివేదిక అంశాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: సరిహద్దునమస్య పట్ల చైనా తనవైఖరి తరచు మార్చుతూ వుండడమూ, మొదట చల్లగా భారతభూభాగాలను ఒకటి వెంట మరొకటి ఆక్రమించుకొంటూ పోయి దరిమిలా తాను పీఠంవేసి వున్నదంతా తమదే నని మొండివాదనకు దిగుతూ వుండడమూ చేస్తున్నట్లు చైనా, భారత్ అధికారుల మధ్య జరిగిన సంప్రతింపులపై వెలువడిన నివేదిక విశదపరచింది.

ఇక్కడ చెల్లడిచెయ్యబడిన నివేదికలో ఇంకా క్రింది అంశాలు కలవు:

"నిక్కచ్చిగా భారత్ చైన భూభాగాలను చైనా తిఖువంటూ ఖండితంగా వాదించింది. భారతదేశ పటాలే సరికాదన్నది. తొలిసారి 1959 లో ఈపటాల ప్రమాణంపై సందేహం వెలిబుచ్చి సరిహద్దులు సరికావన్నది.

1960 లో చైనా-భారత్ అధికారులు ముఖాముఖి చర్చలు జరిపినప్పుడు చైనా కోరుతున్న ప్రాంతి వైశాల్యం తెలియెరిగింది! 2000 చతురపుమైళ్ళ ప్రాంతం తమదన్నది. 1959 జూన్-అక్టోబరి నుంచి అక్కడ తిష్ఠవేసి వున్నది.

చైనా ఇప్పుడు అందజేసిన పటం బట్టి, చైనా సుదీర్ఘంగా చేసిన వివరణలు బట్టి దాదాపు 50 వేల చతురపు మైళ్ళ భారత ప్రాంతంపై తనకు హక్కు కలదని చైనా వాదిస్తున్నట్లు విదితమౌతుంది.

ఇందులో లడఖ్ లోని 12 వేల చతురపు మైళ్ళ ప్రాంతం ఈవరకే చైనా ఆక్రమణలో వుంది.

చైనా కోరుతున్న ప్రాంతాల మండలంవారీ వివరమిది:

తూర్పుమండలం-(ఈశాన్య సరిహద్దు ప్రాంతం) 82,500 చతురపు మైళ్ళు.

కేంద్రమండలం (ఉత్తర ప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్) 500 చతురపు మైళ్ళు.

పశ్చిమ మండలం (లడఖ్, కారాకోరమ్ తూర్పుప్రాంతం)-12000 చతురపు మైళ్లు.

కారాకోరమ్‌కు పశ్చిమంగా వున్న ప్రాంతం (ప్రస్తుతమిది పాకిస్తాన్ కంట్రోల్‌లోవుంది) నుంచి భారత, ఆఫ్ఘనిస్తాన్, చైనాలు కలిసేవరకు-5000 చతురపుమైళ్లు.

నివేదిక వివరాలు

లోక్‌సభకు సమర్పించబడిన నివేదికలో వివిధ అంశాల గురించిన ఈ క్రింది వివరాలు వున్నాయి.

"పశ్చిమాన, అంటే లడఖ్ సరిహద్దుగల భారతీయ ప్రాంతాలు 10 వ శతాబ్దంనుంచి భారతీయ భూభాగంగానే వుంటూవచ్చాయి. చైనావారి చిత్రపటాలు సహా అనేక దేశపటాలు మన అధికారాలు చూపి సింకియాంగ్ దక్షిణ హద్దు కుయన్‌లున్ శ్రేణులకు మించి దక్షిణంగా పోలేదని తేల్చాయి. దీని వల్ల అక్సాయిచిన్ పీఠభూమి, లింగ్‌జీటాంగ్ మైదానాలు చైనా అంతర్భాగం ఎన్నడూ కావని స్పష్టమవుతున్నది. 1865 లోనే అప్పటి కాశ్మీర్ ప్రభుత్వం ఉత్తరఅక్సాయిచిన్ ప్రాంతంలో పోలీసు చౌకీలు నెలకొల్పినట్లు ఆధారాలుకూడా భారత అధికారులు చూపారు. ఇప్పుడు చైనా వాదించే అన్ని ప్రాంతాలలో శిస్తు నివేదికలు మనకే అందేవి. ఈ ప్రాంతం ద్వారా వెళ్లే పర్వత మార్గాలు కాశ్మీరు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే వుండేవి. 1870 లో కాశ్మీరు ప్రభుత్వంతో అప్పటి బ్రిటిష్ - ఇండియన్ ప్రభుత్వం ఈ రహదార్ల సర్వేకు అనుమతికై వప్పందం కూడా చేసుకుంది."

మత, సాహితీ, ఆధారాలు కూడా భారత్ కే అనుకూలం

"ప్రాకృతిక, భౌగోళిక ఆధారాలే గాక, మత, సాహితీ విషయిక ఆధారాలుచూసినా చైనా ఇప్పుడు తనదని వాదించే ప్రాంతాలు భారత భూభాగంలోనివేనని, భారతీయ రాజులు వాటిని పరిపాలించేవారని విదితమవుతున్నది. 150 ఏండ్లుగా అన్వేషకులు, ప్రయాణీకులు, ఇచ్చిన సాక్ష్యాలు, రికార్డులు, వగయిరా అన్నీ చూస్తే ఈ దిక్కున మన సరిహద్దు హిమాలయాలనుంచి ప్రవహించే నీటి అంచు పొడవునా వుండేదని తేలుతున్నది."

తూర్పు సరిహద్దు: 1828 నుంచీ ఆధారాలు

"ఇక తూర్పుదిక్కున మన సరిహద్దు సంగతి. ప్రాచీన వ్రాతప్రతులలో ఉప - మెంటానే ప్రాంతం భారత భూభాగమేనని వ్యవహరించారు. వాటిని భారతీయ వంశాలు పరిపాలించాయి. 1828 నుంచి భారత రాజకీయ అధికారం ఇక్కడ చెల్లుబడి అవుతూవచ్చింది."

"మొత్తం మూడు దిక్కులకు, సంప్రదాయమైన సరిహద్దులు తెలువిధమైన సంధులద్వారా ఏర్పడిన వేనని భారతీయ అధికారులు ఋజువుచేశారు. పశ్చిమానికి సంబంధించినవి 1684, 1842 వప్పందాలు; మధ్యప్రాంతానికి సంబంధించినవి 1890, 1914, 1950, లలో ఏర్పడిన సమాచార సౌకర్యాలు, 1854 వప్పందం; తూర్పుదిక్కుకు సంబంధించినవి 1914 లో జరిగిన సరిహద్దు ధృవీకరణ."

మెక్‌మహాన్ రేఖ: సిమ్లా సమావేశం

"ఇక మెక్‌మహాన్ రేఖ వప్పందం అర్థతీరుంచిన చర్చ కొంతి అనక్తిగలిగినదుంది. 1914 లో సిమ్లాలో జరిగిన సమావేశంలో చైనా, భారత్, టిబెట్, ప్రతినిధులు పాల్గొన్నారు. అప్పుడొక వప్పందం జరిగి సంప్రదాయంగా వస్తున్న సరిహద్దును ధృవపరచారు. ఈ సమావేశంలో పాల్గొన్న టిబెట్ ప్రతినిధిహోదాను చైనా గుర్తించింది. పైగా వప్పందానికి అధ్యంతరమూ తెలుపలేదు. అంతేగాదు; 1947 లో చైనా ఈ వప్పందాన్ని ఆమోదిస్తూ పంపిన లేఖనుకూడా భారత అధికారులు చూపారు. ఇక చివరకు చైనావారు టిబెట్‌ను భారతదేశం ఒక స్వతంత్ర దేశంగా పరిగణిస్తోందంటూ ఆరోపణ చేశారు. దీనిని భారతదేశం ఖండించింది. టిబెట్‌కు చైనాతోగల సంబంధం దాని హోదా, అధికారాలు, ఎంతో వివరించి చెప్పింది."

"చైనా ఈ చర్చలలో బహుకొద్ది దేశపటాలే చూపింది. భారతదేశం బోలెడు చూపింది. వీటిల్లో విదేశాలవి అఖురుకు చైనావికూడా వున్నాయి. పైగా 1950 కి మునుపు ప్రచురించబడిన అధికార పూర్వకమయిన దేశపటం దేనినీకూడా చైనా చూపించ లేదేమో.

అక్సాయిచిన్‌పై చైనా అధికారం చెలాయించిందనడానికి ఇది ఆధారం కాజాలదు. పైగా ఎక్కడో ఒక జమీలో కొంత పంటను టిబెటన్ అధికారులు తీసుకొళ్ళారు గాబట్టి టిబెట్ లడఖ్‌లో చాలా ప్రాంతాన్ని పరిపాలిస్తోందని ఒక పత్రాన్ని చైనావారు ఆధారంగా ఈ చర్చలలో చూపారు. ఇక ఇతర రెవెన్యూ లేదా పరిపాలనా విషయిక రికార్డులు ఏమీలేవు. మధ్య ప్రాంతం గురించి కూడా అస్పష్టంగానే వున్నది వారి వాదన. ఒక మతాధికారి రికార్డు, కొందరు వ్యక్తుల ఇటీవలి ప్రకటన చూపిస్తే ప్రాంతం తమదే నన్నారు. నిలాంగ్ జదంగ్ గురించిన రెండు పత్రాలు చూపారు. ఈ రెండింటి మధ్యకాలం 170 ఏండ్లు! అయినా తమదేనంటారు. భారతీయ ప్రయాణీకులు టిబెట్‌కు వర్తకసుంకం ఇచ్చేవారనిమాత్రమే ఈ పత్రాలు తెలుపుతున్నాయి. బారాహోతి విషయంలో కూడా ఇలాంటి వాదనే చేశారు."

చైనా చూపిన పత్రాలు భ్రాంత్ వాదనకు బలం

చైనా చూపిన అనేక పత్రాలలో సరిహద్దుల గురించిన వివరమయిన ఆధారాలులేవు. పైగా కొన్నిపత్రాలు చైనావాదననే ఖండించాయి! భారతివాదనను ఋజువు చేశాయికూడా. 1956 చైనాపటానికీ, ఈ చర్చలలో చైనా ప్రదర్శించిన దేశపటానికీ తేడాకన్పించింది."

"లడఖ్ టిబెట్‌లో 19 వ శతాబ్దం మధ్యవరకు భాగంగా వుండేదని చైనా వాదన. 17, 18 శతాబ్దాలలో లడఖ్ స్వతంత్రంగా వుండేదని చైనా చూపిన ఆధారాలే చెపుతున్నాయి మరోవైపు."

"సరిహద్దుల గురించి వప్పందాలు చేసుకోవడానికి, పొగుగు దేశాలతో సంప్రతించడానికి, టిబెట్‌కు హక్కు ఎన్నడూలేదని అంటూనే, ఈప్రాంతాలపై టిబెట్ వాదనలను, పత్రాలను, ఆధారంగా ఈ చర్చలలో చైనావారు చూపడం వింతగావుంది!"

"ఈ సరిహద్దు పద్దుబాట్ల గురించి భారత అధికారులుచూపిన సాక్ష్యమంతా బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఆశలేనని త్రోసిపారెయ్యడానికి చైనా అధికారులు విఫలయత్నాలు చేశారు. అటువంటివారే మళ్ళీ బ్రిటిష్ అధికారుల, ఇతర అనధికార పత్రాలు ఆధారంగా వాదించ ప్రయత్నించారు."

కాశ్మీర్ ప్రతిపత్తిని చైనా సవాలుచేసింది

"కాశ్మీర్ రాష్ట్రం సరిహద్దు కొరకోరం కనుమకు పశ్చిమాన ఎంతెవరకూ వున్నది, సిక్కిం భూటాన్‌ల ఉత్తరసరిహద్దులేమిటి? అన్న విషయాలు చర్చించడానికి చైనా అధికారులు పదేపదేనొక్కారించారు. దీనిఅర్థం భారత్ లో జమ్ము-కాశ్మీరు విలీనాన్ని ప్రశ్నించడమే. కాశ్మీరు సరిహద్దుపట్ల భారత్‌కు ఎంత బాధ్యతకలదో, సిక్కిం భూటాన్‌లకు టిబెట్‌తోగలసరిహద్దుపట్లకూడా అంతే బాధ్యతకలదని భారత్ నొక్కి చెప్పింది. సిక్కిం విషయంలో 1890 వప్పందాన్ని చైనా ఇదివరలో ఆమోదించింది. అంటే సిక్కిం విదేశ వ్యవహారాలలో భారత్ ప్రమేయం, బాధ్యత గుర్తించింది. భూటాన్ విషయంలోకూడా అంతే. భూటాన్ ప్రభుత్వకోరికపై చైనాతో దానిసరిహద్దు సమస్యలు ప్రస్తావించటం జరిగింది. పైగా నిగుడు ఏప్రిల్‌లో చౌఎన్‌లై న్యూఢిల్లీవచ్చినపుడు పత్రికలగోష్ఠిలో చెప్పిన విషయాలు స్ఫురణకు తెచ్చాంకూడాను. టేక్‌రికార్డు ప్రసంగం వినిపించాం. అయినా పెకింగ్ పత్రికల్లో ప్రచురించిన విషంగా ప్రసంగాన్ని భారత్‌కు ఈ చర్చలలో చూపటం జరిగింది."

"1947 లో భారత్ కు స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి భారతసరిహద్దుల గురించి బహిరంగంగానే ప్రస్తావించటం జరిగింది. రాజ్యాంగంలో పేర్కొనటం కూడా జరిగింది. అప్పటికే చైనాలో ఇప్పటి ప్రభుత్వం అధికారాని కొచ్చింది. అయినా మన వాదనలను, చర్చలను, ప్రకటనలను, పటాలను చైనా ఎన్నడూ ఖండించి వుండలేదు. పైగా చైనా దేశపటాలలోని లోపాలను భారతప్రభుత్వం ఎప్పటికప్పుడు చైనాకు చూపిస్తూ వచ్చింది. భారత ప్రధానికూడా చౌ-ఎన్-లైతో ప్రస్తావించారు. అప్పుడాయన పటాల సవరణకు తీరిక లేకపోయిందని జవాబిచ్చారు. ఎప్పుడు మన భూభాగంలోకి చైనా చొచ్చుకు వచ్చినా, ముందు మనమే నిరసన తెలుపుతూవచ్చాం, కాని చాలా వాటికి జవాబులే వచ్చేవి కావు. పైగా పాతపటాలు ఆధారంగా తమ క్రొత్త పటాలు తయారయ్యాయని సాకు చెప్పేవారు."

"1959 వేసవిలో ఒక డాక్టరును లాంగ్జూకు పంపాం. ఆ సంగతి చైనాకు తెలిపాం. భారత భూభాగంపై జరిగే కార్యకలాపాలు తమకు అనవసరమని చైనాయే అన్నది. అలా అన్న ఐగువారాలకే లాంగ్జూను ఆక్రమించేసింది. ఇక అక్కడినుంచి మనపై దుష్ప్రచారం పోయడం ప్రారంభించింది.

"ఈ చర్చలలో నూటిమూటికీ బర్మా, నేపాల్‌లతో వప్పందాలను ప్రస్తావించింది చైనా. అవి ఆదర్శం అంటూ మనకు హితవు చెప్పబోయింది. కాని వాటికీ మనకూ ఎక్కడా పోలిక లేదు. మన సంప్రదాయ సరిహద్దు సంగతి గుర్తించబడటం మనకు ముఖ్యం."

మునిసిపల్ కార్మికులకు ఫ్యాక్టరీచట్టం వర్తింపచేయాలి

ఆంధ్రస్థానికసంస్థల జాతీయ మహాసభలో ప్రభుత్వానికి విజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

తెనాలి, ఫిబ్రవరి 10: పురపాలక సంఘాలలోని కార్మికులకు రోజువారీ కూలి పద్ధతి రద్దుచేసి, శాశ్వత ఉద్యోగులుగా నిర్ణయించి, ఫ్యాక్టరీ చట్టం ప్రకారం సెలవులు, పని గంటలు నిర్ణయించాలని, ప్రావిడెంట్‌ఫండు సౌకర్యం ఇవ్వాలని, వివిధ పురపాలక సంఘాలలోను, లోకల్ బోర్డులలోను వ్యవహారాలతో వున్న జీతాలస్థానే వేతనాల సంఘం సిఫారసు ప్రకారం 26 రూ. కనీస వేతనం, 30 రూ. కరువుభత్యం మొత్తం 56 రూ. లు చొప్పున అన్ని ప్రాంతాలవారికి చెల్లించాలని ఆంధ్ర మున్సిపల్స్ లోకల్ బోర్డు జాతీయ కార్మిక యూనియన్ మహాసభవారు ప్రభుత్వానికివిజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

తమను "కంటిన్ జెన్సీమినియల్స్"గా పరిగణించరాదన్నారు.

స్థానిక శ్రీ వెంకటేశ్వరా టాకీస్‌లో ఈనెల 8 వ తేదీన శ్రీ మంతెన వెంకటరాజు (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతను వీరి మహాసభ జరిగింది. ఏలూరు, విజయవాడ, రాజమండ్రి, బందరు, గుంటూరు, ఆదోని, బాపట్ల, చీరాల పట్టణాలనుంచి కార్మిక ప్రతినిధులు 50 మంది ఈ సభలో పాల్గొన్నారు. తెనాలి పురపాలక సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ నన్నపనేని వెంకటరావు పతాకోత్సవం చేశారు. కన్వీనరు శ్రీ కోటగిరి వీరయ్య సభికులకు స్వాగతం చెప్పారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆంధ్ర శాఖ అధ్యక్షులు శ్రీ వేదుల జగన్నాథరావు సభకు అధ్యక్షత వహిస్తూ, మునిసిపల్ కార్మికులను ఎదుర్కొంటున్న సమస్య ప్రత్యేక తరగతికి చెందినవని, ఇతర పరిశ్రమల కార్మికులకు చట్టాల రీత్యా వున్న ప్రయోజనాలు వీరికి లేవన్నారు. ఇందువల్ల మునిసిపల్ కార్మికులు పెక్కు కష్టనష్టాలకు గురి అవుతున్నారన్నారు. ప్రభుత్వం కార్మికుల క్రమశిక్షణ నియమావళిని రూపొందించి పురపాలక సంఘాలకు, లోకల్ బోర్డులకు వెంటనే వర్తింపజేయాలని కోరారు. ప్రత్యేకంగా ప్రభుత్వంలో కార్మిక సంక్షేమ శాఖ అవసరంగా కావాలన్నారు.

స్థానిక సంస్థలలో పని చేస్తున్న కార్మికులలో కొంత మందికి అయినా శాశ్వత ఉద్యోగ వసతి కల్పించాలని, రోడ్డు మరమ్మతు వగైరా కార్యక్రమాలలో నియమించే కార్మికులకు ఈ ప్రయోజనం కల్పించాలని, కంట్రాక్టు పద్ధతిని రద్దు చేయాలని, నిర్మాణ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టి కంట్రాక్టు పద్ధతిలో కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయతీ రాజ్యంగా చెప్పే పరిషత్తుల యాజమాన్యానవున్న కార్మికుల హక్కులు రక్షించుటకు శాసనంలో అవకాశం లేదని, కనక ఇకనైనా పంచాయతీ చట్టంలో కార్మికులకు తగు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం జారీ చేస్తున్న జి. వో. లకు పురపాలక సంఘాలు చేస్తున్న భాష్యం మూలంగా కార్మికులకు రావలసిన ఆరు రూపాయలు మినహా యిస్తున్నారని, ఇలాంటివి నివారించే ఏర్పాటు జరగాలని కోరారు.

శ్రీ మంతెన వెంకటరాజు మాట్లాడుతూ, కమ్యూనిస్టులు ఏవిధంగా కార్మికులను స్వప్రయోజనాలకు వినియోగించుకుంటున్నదీ వివరించారు. బెజవాడ, రేపల్లె, గుంటూరు, మొదలగు పురపాలక సంఘాలు కమ్యూనిస్టు పరిపాలనలో వున్నప్పుడు పాకీ పని వారికి ఒక్క రూపాయి జీతం పెంచలేదయని ప్రశ్నించారు. కార్మికులలో ఐకమత్యం లేక కొందరు కమ్యూనిస్టులకింద, ఇంకా కొందరు మరో పార్టీ నాయకత్వంకింద చేరుతున్నందున వీరి స్థితి అధ్వాన్నంగా వుందన్నారు. సమ్మెలు చేయించే కమ్యూనిస్టుల నాయకత్వం పనికి రాదని, దేశంలో ఉత్పత్తి పెరిగి, వినిమయం సరిగా జరిగిన నాడు కార్మికులకు శ్రేయస్సు కలుగుతుందంటూ శ్రీ వెంకటరాజు తన ప్రసంగాన్ని ముగించారు.

శ్రీయుతులు గిరిపల్లి సత్యనారాయణ, కంబరిగి రామారావు కార్మికోద్యమాన్ని గురించి ప్రసంగించిన పిమ్మట కన్వీనరు శ్రీ కోటగిరి వీరయ్య నివేదిక సమర్పించారు. శ్రీ గొట్టిపాటి ఆనందరావు, శ్రీ అన్నాబత్తుని సూర్యనారాయణ కూడా కార్మికుల సమస్యాన్ని గురించి ఉపన్యసించారు. ఈ క్రింది వారిని నూతన కార్యవర్గంగా ఎన్నుకొన్నారు.

అధ్యక్షులు: శిరిపల్లి సత్యనారాయణ (ఏలూరు), ఉపాధ్యక్షులు: వేదుల జగన్నాథరావు (హైదరాబాద్), కంబరిగి రామారావు (రాజమండ్రి, సెక్రటరీ: కోటగిరి వీరయ్య (తెనాలి), సహాయ కార్యదర్శి: కె. హనుమంతప్ప (ఆదోని), కోశాధికారి: నత్తల భిక్షాలు (తెనాలి), సభ్యులు: శ్రీయుతులు యడ్లినల్లి వెంకటేశ్వరరావు (చీరాల), పిమ్మకాయల వెంకన్న (రాజమండ్రి), శ్రీమతి తోట అనసూయమ్మ (తెనాలి), అన్నాబత్తుని సూర్యనారాయణ (తెనాలి), పసుపులేటి కోటయ్య (బాపట్ల), చింతల వెంకటస్వామి (విజయవాడ), సేనావందనం (గుంటూరు), గొట్టిపాటి ఆనందరావు (చీరాల) గార్లు—కోటగిరి వీరయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.



వ్యస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

అట్లాస్ అట్లాస్ అట్లాస్

లవ్-ఓ విటోలా గ్రీన్ టాప్

పెద్ద బహుమతి స్కీము

ATLAS REGISTERED LOVE-O ATLAS VITOLA ATLAS ORANGEETA GREEN TOP

ATLAS ESSENCE

ఈ తేలికైన నిబంధనలను అనుసరించండి

● మీకు బహుమానము దొరికే వరకు లవ్-ఓ, విటోలా మరియు గ్రీన్ టాప్ పాలియములను విడవకుండా కొనండి.

● మీకు లవ్-ఓ, విటోలా మరియు గ్రీన్ టాప్‌లను కొనినపుడు ఆ పీసాంబున్న క్రౌన్ కార్కులను పోగుచేయండి. ఆ క్రౌన్ కార్కులతో మీకు బహుమానము దొరకవచ్చును. కనుక వాటిని వదలివేయకండి.

● క్రౌన్ కార్కులలో 25 % వాటిపైన కార్కు క్రింద 'అట్లాస్ ఎస్సెన్స్ ('ATLAS ESSENCE') అను మాంయెక్క ఇంగ్లీసు విడి అక్షరములు ఉన్నాయి.

● దాకటో కార్కులను కోస్తే కొన్ని క్రౌన్ కార్కులలో పైన చెప్పిన విధముగా ఇంగ్లీసు అక్షరాలు మీకు కనిపిస్తాయి 20 బహుమతులు యివ్వబడరాయి కనుక వీటిని పోగుచేయడమునకు ప్రయత్నము చేస్తూనే ఉండండి. పైన చెప్పినట్లు 'అట్లాస్ ఎస్సెన్స్' ('ATLAS ESSENCE') అనే మాట పూర్తి అయేవరకు క్రౌన్ కార్కులను పోగుచేయండి.

● పై మాట పూర్తి అవగానే ఆ పన్నెండు క్రౌన్ కార్కులను మీ పేరు చిరునామా తీర్చిదిద్దిన క్రాస్ పెంబడే కవర్లో ఎ. డి. పార్కెర్‌లో రైరెక్టర్, 'అట్లాస్ ఎస్సెన్స్' అట్లాస్ హౌస్, పూనా 1 ఎడ్రసుకు పంపండి. మీ పార్కెర్ అట్లాస్ హౌస్‌కు ముందుగా చేరితే మీకు మొదటి బహుమానము లభిస్తుంది. కాని మీ పార్కెర్ రెండవదిగా చేర మూడవదిగా అందితే మీకు రెండవ లేక మూడవ బహుమానము వస్తుంది. ఎవరైనా ఎన్నో బహుమతులను పొందవచ్చును. ఎందుకంటె, ఎన్నో వందల అవకములు అడ్డుపేపి పెట్టబడ్డాయి.

● కేళమంతటా పోర పాపీయములను తయారుచేయు కంపెనీవారికి లవ్-ఓ, విటోలా మరియు గ్రీన్ టాప్‌లను తయారుచేసే అమ్మేటకు మేము అధికారము యిచ్చేము. వారిని క్రౌన్ కార్కులను పోగుచేసి బహుమానము పొందండి.

● పోస్టాఫీసు నుంచి పార్కెర్ అందిన వారికి, మేము వ్రాసినట్లే బహుమతులు యివ్వబడరాయి. అట్లాస్ ఎస్సెన్స్ రైరెక్టరే బహుమతులు యివ్వడములో తుది నిర్ణయము. దాని మీద ఏ అపీలులూ అంగీకరింపబడవు.

ఇరవై చక్కని బహుమతులు

1. విమానములో యు. కె. అమపోసు ఉచితమైన టిక్కెట్టు
2. పిలిప్స్ రేడియో
3. సింగర్ కుట్టు మెషీను
4. అట్లాస్ బెంట్స్ సైకిల్
5. అట్లాస్ లేడీస్ సైకిల్
6. బెంట్స్ వేలిగడియారము
7. లేడీస్ వేలిగడియారము
8. పిల్లల సైకిలు
9. రెండు కంటీవరము చిరలు
10. రెండు కాశ్మీర్ పిల్కు చీరలు
11. ఒక సూటుకు సరిపడే టెర్లాన్ బట్ట
12. ఆడవారు కుట్టి ధరించుటకు నైలాన్ బట్ట
13. ప్రెషర్ కుక్కర్
14. ఎలెక్ట్రిక్ వంక
15. పార్కర్ పెన్
16. టి సెట్
17. ఎలెక్ట్రిక్ టేబుల్ ల్యాంపు
18. పన్నెండు గాజు గ్లాసులు
19. ఎలెక్ట్రిక్ యిస్త్రీ పెట్టె
20. ఒక మూటా టేప్

పిలిప్స్ 33/5.T

నేడే విడుదల! ఈ దిగువ కేంద్రాలలో

విజయవాడ .... మారుతీ సినిమా

గుంటూరు .... శేష్‌మహాల్

రాజమండ్రి .... మినర్వా టాకీస్

ఆమె, విందు భోజనము విందుకు చేశాను అని విచారించింది...



ఈనో ఆమెకు వెంటనే గుణమిచ్చింది

ఈనో 'ఫ్రూట్ సాల్ట్'

ఒక చిన్న చెంచాడు ఈనో ఒక గ్లాసెడు నీళ్లలో కలిపిన అది మిక్కిలి రుచికరముగా వుండును. అలసటను పోగొట్టి విశ్రాంతిని నిచ్చును. పెరయుచు పొంగే ఈనో 'ఫ్రూట్ సాల్ట్' హృద్యముగా పనిచేయును. అది కడుపులో అస్వస్థతను వేగముగా పోగొట్టి జీర్ణశక్తిని క్రమపరచి, జీర్ణ ఉపశమనమును కల్గించును.

'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిస్టరు చేయబడిన ట్రేడు మార్కులు

జీనమ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

E/1/P/2/60

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras: 2544 & 21747 Hyderabad: 5703